APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 27 - 04- 2025 | సంపుటి : 15 | సంచిక : 268 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి




హైదరాబాద్ విడిచి వెళ్లండి 2 లో..



టీడీపీకి వెనుకబడిన వర్గాలే వెన్నెముక 2 లో..

## ఓరుగల్లులో కొత్త చరిత్ర



- నేడు వరంగల్‌లో బిఆర్ఎస్ వజ్రోత్సవ వేడుక
- భారీగా జన సమీకరణకు ఏర్పాట్లు
- 25 లక్షల మంది వస్తారని పార్టీ వర్గాల అంచనా
- కెసిఆర్ ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి
- కొత్త చరిత్ర సృష్టిస్తుందన్న కెటిఆర్

**హైదరాబాద్- నీలగిరివార్త :**

వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఆదివార్ వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో జరుగనుంది. దీనికోసం బిఆర్ఎస్ భారీగా ఏర్పాట్లుచేసింది. దాదాపు 25 లక్షల మంది జనం వస్తారని అంచనా వేస్తున్నారు. అధికారం కోల్పోయాక, పార్లమెంటు ఎన్నికల్లో బొక్కబోర్లా పడ్డ తరవాత జరుగుతున్న సభ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. పార్ఈ అధినేత కెసిఆర్ గత కొతకాలంగా ఫామ్‌హౌజ్‌కే పరిమతం అయ్యారు. ఈక్రమంలో ఆదివారం నాటి సభలో కెసిఆర్ ఏం సందేశం ఇస్తారన్నది ఆసక్తిగా మారింది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో వరంగల్ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఓరుగల్లు వేదికగా జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ సైనికులతో పాటు తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్యనేతలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వ హించారు. అయితే, ప్రతి గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఉదయాన్నే గులాబీ జెండాలు ఆవిష్కరించి కదలి రావాలని కేటీఆర్ సూచించారు. పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక సభ కావడంతో, సభకు హాజరయ్యే వారు గులాబీ రంగు దుస్తులు ధరించి రావాలని కోరారు. రాష్ట్ర నలుమూలల నుంచి సభకు తరలి రావాలనే ఉత్సాహం ప్రజల్లో పెద్ద ఎత్తున కనిపిస్తుంది.. వారందరినీ సమన్వయం చేసుకుని అనుకున్న సమయానికి సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళిక

మిగతా 2వ పేజీలో..

## ఎల్కతుర్తి సభకు ఎట్లనన్న పోవాల్సిందే!

- కాలినడక, సైకిల్, లారీ, డీసీఎం, బస్సు, కారు ఎట్టాగోగట్ల
- ఏది దొరికితే అది ఎలాగన్న ఎల్కతుర్తి దాక పోయిరావాలె!
- తింటే గారెలే తినాలి, వింటే కేసీఆర్ ప్రసంగమే వినాలనుకొంటున్న జనం
- కేసీఆర్ సార్ ముఖం చూసి రావాలే.. లక్షలాదిమంది రాష్ట్ర ప్రజల అకాంక్ష
- అవగాహన కల్గడానికి కాంగ్రెస్ పార్టీకి కొంత సమయం ఇవ్వాలనే ధోరణి
- చాలా రోజుల నిశ్శబ్దం తర్వాత నిర్వహిస్తున్న సభకు విశేష ప్రాధాన్యం
- కేసీఆర్ ఈ సభలో ఏం మాట్లాడతరో? రాష్ట ప్రజలతోపాటు అందరి ఆసక్తి
- మాట్లాడినా, నిశ్శబ్దంగా ఉన్నా 25 ఏళ్లుగా అందులో ఏదో ఆంతర్యం
- సభల నిర్వహణలో కేసీఆర్‌ది ఒక ప్రత్యేకశైలి.. అందేసిన చేయి
- రాజకీయాల్ని కానీ, మీడియా కానీ తన చుట్టే గింగిరాలు కొట్టించే కేసీఆర్
- ఒక్కడుగా పోరాటానికి పిడికిలెత్తిన కేసీఆర్‌కు లక్షలాది పిడికిళ్ల బాసట
- బహుభాషా కోవిదుడు, రాజకీయ చాణక్యుడు పరిపాలనాదక్షుడు



**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**

నేను బక్కపల్చని వ్యక్తినే కావచ్చు కానీ మూడు కోట్ల తెలంగాణ ప్రజల మద్దతే నాకున్న బలం. ఇదేసహకారం మద్దతు అందిస్తే శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తీరుతాం ప్రత్యేక రాష్ట్రసాధన కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం. ఈ లక్ష్యసాధనలో వెనకడుగు వేస్తే నన్నే కాదు, తెలంగాణ రాష్ట్ర సమితి నాయకులనెవరినైనా ప్రజలు రాళ్లతో కొట్టి చంపవచ్చు. ఉద్యమ నిర్మాణం లో చిత్తశుద్ధి చూపని నాయకులను నిలదీసే విధంగా తెలంగాణ ప్రజానీకంలోచైతన్యంతీసుకురావడం మా లక్ష్యం. తెలంగాణ సింహ గర్జన సభ రాష్ట్ర ఏర్పాటును కోరుతున్నది. ఎన్నేళ్లుగా దగాపడ్డ తెలంగాణ ఇక మౌనంగా ఉండలేదు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించే వరకు మూడు కోట్ల ప్రజలు సింహాలై గర్జిస్తారు ఇది గులాబీ జెండా ఎగరవేసిన నెల రోజుల్లోపే మే 17, 2001 నాడు కరీంనగర్‌లో నిర్వహించిన సింహగర్జన సభలో కేసీఆర్ చేసిన ప్రసంగం. ఈ సభ ద్వారా రాష్ట్ర సాధన మార్గాలను ఉద్యమంపట్ల తనకున్న నిబద్ధతనూ తెలియచెబుతూ ప్రజల్లో రాష్ట్రం ఏర్పడుతుందనే గొప్ప విశ్వాసాన్ని కలిగించారు. దీంతో ఒక్కడుగా మొదలై పోరాటానికి

మిగతా 2వ పేజీలో..



## బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు

- తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదు
- ఎమ్మెల్యే హరీష్ రావు వ్యాఖ్య

**వరంగల్- నీలగిరివార్త :**

బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు.. తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తెలంగాణ ప్రజల పక్షంలోనే బీఆర్ఎస్ ఉంటుంది అని హరీష్ రావు పేర్కొన్నారు. వరంగల్ జిల్లా చేరుకున్న మాజీమంత్రి హరీష్ రావు కి బీఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభా ఏర్పాట్లను ఆయన దగ్గరుండి పరిశీలించారు. సభకు వచ్చే కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఇక, హరీష్ రావు మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాలో అతి పెద్ద సభకు వేదిక నిలిచింది.. ఇప్పటికి సభ ఏర్పాట్లు పూర్తయ్యాయి.. ఇప్పటికే జనం సభకి తరలి వస్తున్నారు.. మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఒక్క పథకం ఇవ్వడం లేదని హరీష్ రావు

మిగతా 2వ పేజీలో..

## తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు



2 లో..

## అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన

- రికార్డు స్థాయిలో 20వేల కోట్లతో రైతు రుణమాఫీ
- నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం
- పెట్టుబడులను ఆకర్షించేలా కార్యక్రమాలు
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో సిఎం రేవంత్

**హైదరాబాద్- నీలగిరివార్త :**




సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికోసం అనేక పథకాలను తీసుకొచ్చామని అన్నారు. దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే రూ.20 వేల కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన భారత్ సమ్మిట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నాం. వరికి మద్దతు ధరతో పాటు- రూ.500 బోనస్ ఇస్తున్నాం. పట్టభద్రులు సర్టిఫికెట్ తీసుకుంటున్నారు. కానీ ఉద్యోగాలు లేవు. యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చాం. ప్రజలకు ఏ సమయంలో ఏది అవసరమో కాంగ్రెసకు బాగా తెలుసని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమ్మిట్‌కు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతల, విదేశీ ప్రతినిధులు హాజయ్యారు. వివిధ అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. బహుళత్వం- వైవిధ్యం, పోలరైజేషన్‌ను అధిగమించడం, వేగవంతమైన న్యాయం,

మిగతా 2వ పేజీలో..

## దారితప్పి వస్తున్న రాహుల్‌కు స్వాగతం

- 16నెలల కాంగ్రెస్ పాలనలో రాచి రంపాన పెట్టారు
- ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేస్తూ ట్వీట్

**హైదరాబాద్- నీలగిరివార్త :**



కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సెటైర్లు వేశారు. దారితప్పి తెలంగాణకు వస్తున్న ఎన్నికల గాంధీ గారికి స్వాగతం అని వ్యంగ్యంగా అన్నారు. మోసపూరిత హామీలు.. అబద్ధపు వాగ్దానాలతో తెలంగాణ ప్రజలను నిండా ముంచేసి హైదరాబాద్‌కు వస్తున్న రాహుల్ గాంధీకి సుస్వాగతం అని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా రాహుల్ గాంధీకి ఎమ్మెల్సీ కవిత పలు ప్రశ్నలు సంధించారు. 16 నెలల పాలనలో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం రాచిరంపాన పెట్టిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. హైడ్రా, మూసీ పేరుతో పేద ప్రజల మీదికి బుల్డోజర్లు పంపిందని.. లగచర్ల బంజారా ఆడబిడ్డలపై అర్ధరాత్రి వేళ అఘాయిత్యాలకు ఒడిగట్టిందని.. సర్కారు దుశ్చర్యకు అడ్డంకిగా ఉన్నారని బంజారా యువతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిందని తెలిపారు. ఎర్ర బుక్కు పట్టుకుని రాజ్యాంగాన్ని రక్షించాలంటూ దేశమంతా తిరిగే మీరు తెలంగాణలో మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవ హక్కులను మంటకలుపుతూ.. దమనకాండ కొనసాగిస్తూ.. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు.. మీ మౌనం దేనికి సంకేతమని నిలదీశారు. రేవంత్ రెడ్డి

మిగతా 2వ పేజీలో..

## కర్రెగుట్టల్లో భారీ ఎన్ కౌంటర్!

- 28 మావోయిస్టులు మంది మృతి?
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- హిడ్మా తప్పించుకున్నట్లు ప్రచారం

**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**

ఛత్తీస్ ఘడ్ సరిహద్దు కర్రెగుట్టల్లో భద్రతా బలగాలకు మావోయిస్టులకు మధ్య భారీ ఎన్ కౌంటర్ జరిగింది. అధికారిక వివరాలు తెలవనప్పటికీ జరుగుతున్న ప్రచారం మేరకు ఈ సంఘటనలో 28 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు తెలుస్తుంది. గత 5 రోజులుగా ఇక్కడ వేలాది మంది భద్రత బలగాల ఆధ్వర్యంలో కూంబింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ దాడిలో 28 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు ప్రచారం సాగుతోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందంటున్నారు. ఇదిలా ఉండగా

మిగతా 2వ పేజీలో..







## 14 ప్రదేశాలకు హైఅలర్ట్

- అత్యవసరమైతే తప్ప సందర్శించొద్దు
- ఉగ్రదాడులు జరగొచ్చని హెచ్చరికలు
- ప్రత్యేక ఆక్టోపస్ బృందాల మోహరింపు

**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**



పహల్గామ్ ఉగ్రవాద చర్యల దాడి వెనకాలపాకిస్తాన్ ప్రోత్భలం ఉందని భారత్ బలంగా విశ్వసిస్తోంది ఇందులో భాగంగానే పాకిస్థాన్‌పై ప్రతీకార చర్యలకు దిగింది. ఇప్పటికే పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. పహల్గామ్ ఉగ్రవాద చర్యకు దీటుగా స్పందిస్తోంది భారత ప్రభుత్వం. ఉగ్రవాదులను ఏరివేసే దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే పలువురు

మిగతా 2వ పేజీలో..

## మస్కిటో కాయిల్ పొగతో ఊపిరాడక బాలుడు మృతి

- మరో బాలిక నీలోఫర్‌లో చికిత్స

**హైదరాబాద్- నీలగిరివార్త :**



రంగారెడ్డి జిల్లా హయత్ నగర్‌లో విషాద ఘటన జరిగింది. దోమలు ఎక్కువగా ఉండడంతో ఇంట్లో పరుపు మీద దోమల కాయిల్ పెట్టి పడుకున్నారు. అయితే ఆ దోమల కాయిల్ దురదృష్టవశాత్తూ కిందపడడంతో పరుపుకి అంటుకోవడంతో దట్టమైన పొగలు వ్యాపించాయి. ఊపిరాడక రెహమాన్(4) అనే బాలుడు మృతి చెందాడు. మరో బాలిక ఫాతిమా (5) పరిస్థితి విషమంగా ఉంది. బాలికను నీలోఫర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. దోమల కాయిల్స్, ఇతర మందులకు కొత్తలో

మిగతా 2వ పేజీలో..



# హైదరాబాద్ విడిచి వెళ్లండి

## పాక్ పౌరులకు పోలీసుల నోటీసులు

**హైదరాబాద్- నీలగిరివార్త :** ఆదివారంలోగా హైదరాబాద్‌ను విడిచి వెళ్లిపోవాలని ... హైదరాబాద్‌లో ఉంటున్న నలుగురు పాక్ పౌరులకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కేంద్ర హోం శాఖ ఆదేశాలతో పలు రాష్ట్రాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. వివిధ రాష్ట్రాల్లో ఉంటున్న పాకిస్థానీయులను గుర్తిస్తున్నారు. హైదరాబాద్‌లో ఉంటున్న నలుగురు పాక్ పౌరులకు పోలీసులు నోటీ-సులు ఇచ్చారు. వీరు షార్ట్ టర్మ్ వీసాలతో ఉంటు-న్నట్లు- గుర్తించారు. రేపటిలోగా హైదరాబాద్ విడిచి వెళ్లాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో మొత్తం 213 మంది పాకిస్థానీయులు ఉన్నట్లు గుర్తించారు.

# వరంగల్ సభకు 25 అంబాసిడర్ కార్లతో ర్యాలీ

## జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్- నీలగిరివార్త :** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల నేపథ్యంలో శేరిలింగంపల్లి నుండి వరంగల్ ఎల్కతుర్తికి 25 అంబాసిడర్ కార్లు బయల్దేరాయి. ఈ అంబాసిడర్ కార్ల శ్రేణిని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం బంజారాహిల్స్‌లోని ఎమ్మెల్సీ కవిత నివాసంలో జరిగింది. బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా, వినూత్నంగా 25 అంబాసిడర్ కార్లను గులాబీ రంగుతో ఆకర్షణీయంగా ఏర్పాటు- చేసిన శేరిలింగంపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రవి యాదవ్‌ను ఎమ్మెల్సీ కవిత అభినందించారు. బీఆర్ఎస్ పార్టీ గుర్తు అయినటు-వంటి అంబాసిడర్ కారును గులాబీమయం చేసి.. 25 కార్లతో ఎల్కతుర్తి సభా ప్రాంగణానికి బయలుదేరిన రవి యాదవ్‌కు కవిత శుభాకాంక్షలు తెలియజేశారు. కేసీఆర్ మీద, బీఆర్ఎస్ పార్టీ మీద రవి యాదవ్ చూపిస్తున్న ప్రేమ, ప్రజల ఆదరణ పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు-న్నానని కవిత పేర్కొన్నారు.

# మావోయిస్టులతో చర్చలు జరపండి

- కర్రెగుట్ట కూంబింగ్ తక్షణం ఆపేయండి
- కేంద్రానికి సిపిఐ నేత కూనంనేని వినతి

**హైదరాబాద్- నీలగిరివార్త :** శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు పదే పదే ప్రతిపాదనలు పంపిస్తున్నప్పటికీ ఛత్తీస్ ఘడ్ సరిహద్దులోని కర్రెగుట్టలో భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహించడం సమంజసం కాదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. తక్షణమే కర్రెగుట్ట అడవులలో కూంబింగ్ నిలిపివేసి.. మావోయిస్టులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్చలకు అంగీకరించాలని డిమాండ్ చేశారు. వేలాది మంది సాయుధ బలగాలు చుట్టు-ముట్టి మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా మారణ హోమం చేయడం సరైన చర్య కాదని ఎమ్మెల్యే కూనంనేని అన్నారు. ఇక, అణచివేత ఒక్కటే మార్గం కాదని వాటిని చర్చల ద్వారా పరిష్కరించాలని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. తాము శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు మరోసారి చేసిన ప్రతిపాదనను పెడచెవిన పెట్టడం శ్రేయస్కరం కాదని సూచించారు. ఇప్పటికే మావోయిస్టులు పదుల సంఖ్యలో హతమైనట్లు-వార్తలు వస్తున్నాయి.. అలాగే, సాయుధ బలగాలు వడదెబ్బకు గురైనట్లు-సమాచారం వస్తుంది.. వీటన్నింటిని పరిగణలోకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాలని కూనంనేని విజ్ఞప్తి చేశారు.

# తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్- నీలగిరివార్త :** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తనకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిలు నకిలీ వీడియోలను విడుదల చేశారని.. వారిపై చర్యలు తీసుకోవాలంటూ మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో తీన్మార్ మల్లన్న ఫిర్యాదు చేశారు. దీంతో గతేడాది మే 25న వారిద్దరిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే, తాజాగా ఈ కేసును కొట్టేయాలని కోరుతూ కెటిఆర్, జగదీశ్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో న్యాయస్థానం విచారణ చేపట్టగా.. వ్యక్తిగతంగా ఎవరినీ ఉద్దేశించి కెటిఆర్, జగదీశ్ రెడ్డిలు వ్యాఖ్యలు చేయలేదని.. రాజకీయ కక్షసాధింపులో భాగంగా కేసు నమోదు చేశారని..కాబట్టి ఈ కేసును కొట్టివేయాలని పిటిషనర్ల తరఫున న్యాయ వాది వాదనలు వినిపించారు. దీంతో పోలీసులు, తీన్మార్ మల్లన్నకు కోర్టు నోటీ-సులు జారీ చేసిందది.

# 14 ప్రదేశాలకు హైఅలర్ట్

మొదటి పేజీ తరువాయి

ఉగ్రవాదుల ఇళ్లను ఆర్మీ ధ్వంసం చేసింది.దాడికి పాల్పడిన వారిని ఎలాగైనా పట్టుకుని తీరుతామని భారత ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది. దీంతో ఇండియా పాకిస్థాన్ బోర్డర్‌లో కూడా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అయితే ఇదే తరుణంలో కేంద్ర నిఘా వర్గాలు కీలక హెచ్చరిక జారీ చేసింది. దేశంలోని పలు ప్రాంతాలకు హై అలర్ట్ జారీ చేసింది. కొన్ని ప్రాంతాల్లో ఉగ్ర దాడులు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ఏపీతో పాటు తెలంగాణకు సంబంధించి 14 ప్రదేశాలను హై అలర్ట్ జోన్‌లుగా ప్రకటించారు. తదుపరి నోటీసులు వచ్చే వరకు ఈ ఆదేశాలు అమల్లోకి వస్తాయని అధికారులు తెలిపారు. శనివారం రాత్రి నుంచి ప్రత్యేక ఆక్టోపస్ (కౌంటర్ టెర్రరిస్ట్ ఆపరేషన్స్ ఆర్గనైజేషన్) బృందాలు ఈ ప్రాంతాల్లో మోహరించాలని నిర్ణయం తీసుకున్నారు. అత్యవసరమైతే తప్ప ఈ ప్రాంతాల్ని ప్రాంతాలను సందర్శించకుండా ఉండాలని అధికారులు సూచించారు ఒకవేళ అనివార్యంగా వెళ్లాల్సి వస్తే అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనుమానాదస్పద వస్తువులు, లేదా మనుషులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

**ఈ జాబితాలో ఏయే ప్రాంతాలు ఉన్నాయంటే!**

**హైదరాబాద్ నగరం :** రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, కూకట్‌పల్లి, నాంపల్లి, మహాత్మాగాంధీ బస్ స్టేషన్, ట్యాంక్ బండ్.

**విజయవాడ :** రైల్వే స్టేషన్, పండిట్ నెహ్రూ బస్ స్టేషన్, ఎం.జి.రోడ్.

**విశాఖపట్నం :** రైల్వే స్టేషన్, రామకృష్ణ బీచ్, జగదాంబ జంక్షన్.

**తిరుపతి :** తిరుమల, అలిపిరిలో ప్రాంతాల్లో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా పర్యాటకులకు టార్గెట్ చేసుకొని దాడులు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.

# దారితప్పి వస్తున్న రాహుల్‌కు స్వాగతం

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం సాగించిన ఈ రాక్షసకాండను జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించిందని పేర్కొన్నారు. కరెంట్ పోయిందని సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే అరెస్టులు చేస్తున్నారని, వేధింపులకు గురిచేస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. పచ్చని అడవిని సర్వనాశనం చేస్తున్నారని సెంట్రల్ యూనివర్సిటీ-విద్యార్థులు నిరసనకు దిగితే వారిపై లాఠీల మోతలు.. అక్రమ కేసులు.. అరెస్టులతో వేధించారని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఈ హైదరాబాద్ పర్యటనలో హెచ్‌సీయూను సందర్శించి లాఠీ దెబ్బలు తిన్న, వేధింపులకు గురైన విద్యార్థులను పరామర్శించాలని రాహుల్‌గాంధీకి సూచించారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని, మీ సోదరి ప్రియాంకా గాంధీని.. మిమ్మల్ని నమ్మి అధికారమిస్తే ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తీవ్ర నిర్బంధం, అణచివేతను బహుమతిగా ఇచ్చారని విమర్శించారు. బిహార్ లో విద్యార్థుల గోడు వినాలని వారి పక్షాన గళమెత్తిన మీరు.. తెలంగాణలో గ్రూప్ -1 అభ్యర్థుల ఆందోళనలపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. మీరు, సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీ-ల పరిస్థితి ఏమిటని ఎమ్మెల్సీ కవిత నిలదీశారు. డిసెంబర్ 9 , 2023 న రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని సగానికే పరిమితం చేశారని.. దేశానికి ఆదర్శంగా నిలిచిన రైతుబంధు పథకానికి తూట్లు- పొడిచి ఆ పథకాన్ని నిర్వీర్యం చేశారని.. అయినా మీ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీయరెందుకు అని అడిగారు. కళ్యాణ లక్ష్మితో పాటు- తులం బంగారం ఏమైంది? మహిళలకు నెలకు రూ.2500 ఏమయ్యాయి? 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఎప్పుడు ఇస్తారు.. ఆరు గ్యారంటీలు, 420 హామీలను ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో ప్రజల మీదికి బుల్డోజర్లు పంపిందని.. లగచర్ల బంజారా ఆడబిడ్డలపై అర్ధరాత్రి వేళ అఘాయిత్యాలకు ఒడిగట్టిందంటూ ఫైర్ అయ్యారు. సర్కారు దుశ్చర్యకు అడ్డంకిగా ఉన్నారని బంజారా యువతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగించిన ఈ రాక్షసకాండను జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించిందని దతెలిపారు. కరెంట్ పోయిందని సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే అరెస్టులు.. వేధింపులు.. బెదిరింపులకు గురిచేశారన్నారు. పచ్చని అడవిని సర్వనాశనం చేస్తున్నారని సెంట్రల్ యూనివర్సిటీ-విద్యార్థులు నిరసనకు దిగితే వారిపై లాఠీల మోతలు, అక్రమ కేసులు, అరెస్టులతో ఇబ్బం దులకు గురిచేశారన్నారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని, ప్రియాంకా గాంధీని, రాహుల్ గాంధీని నమ్మి అధికారమిస్తే ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తీవ్ర నిర్బంధం, అణచివేతను బహుమతిగా ఇచ్చారంటూ వ్యాఖ్యలు చేశారు.

# టీడీపీకి వెనుకబడిన వర్గాలే వెన్నెముక

- టీడీపీకి వెనుకబడిన వర్గాలే వెన్నెముక
- మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తా
- మత్స్యకారుల సేవలో' పథకాన్ని ప్రారంభించిన చంద్రబాబు


**శ్రీకాకుళం- నీలగిరివార్త :**

టీడీపీకి వెనుకబడిన వర్గాలే వెన్నెముక అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. స్థానికుల సమస్యలు, పేదల కష్టాలు చూశానని.. కొందరు జాలర్ల ఆదాయం కూడా కాజేస్తున్నారని తెలిపారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తామని స్పష్టం చేశారు. ఎన్ని ఇబ్బందులున్నా మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా 'మత్స్యకారుల సేవలో' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో వెనకబడిన వర్గాలన్నీ కూటమికి అండగా నిలిచాయని.. వెనుకబడిన వర్గాల కోసం మరిన్ని కార్యక్రమాలు తీసుకొస్తామని సీఎం వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారని.. వైసీపీ హయాంలో తీసుకొచ్చిన రుణాలు ఏం చేశారో కూడా లెక్కలు లేవని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే జాలర్ల దశదిశ మారిందన్నారు. వేట విరామ సమయంలో జాలర్లకు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. మత్స్యకార కుటు-ంబాలకు రూ.20 వేల చొప్పున సాయం అందిస్తున్నామని తెలిపారు. పథకం కింద 1,29,178 కుటు-ంబాలకు రూ.259 కోట్ల లబ్ధి చేకూరుతోందని చెప్పారు. 'గత నాయకుల మాదిరిగా మేము కూడా బటన్ నొక్కొచ్చు కానీ.. నేరుగా మీ దగ్గరికే వచ్చాం.. మీ సమస్యలు తెలుసుకున్నాం. మీ కష్టాలు తెలుసుకుని నేరుగా పథకాలు అందిస్తున్నాం' అని తెలిపారు. అన్ని మత్స్యకార గ్రామాలను



బాగుచేస్తామని తెలిపారు. ప్రభుత్వం బాధ్యతగా ఉండాలని.. ప్రజల ఆదాయం పెంచాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను ప్రభుత్వం మెరుగుపరిచాలన్నారు. గతంలో నేతలు వస్తే చెట్టు- నరికేయడం.. పరదాలు కట్టడం జరిగేవని విమర్శించారు. గతంలో ఉద్దానం ప్రాంతానికి ఎర్రన్నాయుడు నీళ్లు సాధించారని గుర్తుచేశారు. ఇప్పుడు రామ్మోహన్ ఆధ్వర్యంలో భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్తికాబోతోందన్నారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు రావాలన్నారు. 9 షిప్పింగ్ హార్బర్ల నిర్మాణం చేపడుతున్నామని..ఏడాదిలోగా షిప్పింగ్ హార్బర్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. దేశంలో ఉత్పత్తయ్యే మత్స్య సంపదలో ఏపీ నుంచే 29శాతం అని చెప్పుకొచ్చారు. మత్స్యకారుల పిల్లలను బాగా చదివించే బాధ్యత తీసుకుంటామన్నారు. ఇప్పటికే 6 రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు-చేశామని..అవకాశాలను ఉపయోగించుకుని ముందుకు సాగాలని అన్నారు. ఎచ్చెర్లలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు- చేస్తామని తెలిపారు. స్థానికులకే ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మా కంటే చిన్న వయస్సులో ఉన్నవారిలా చంద్రబాబు అహర్నిశలు పనిచేస్తున్నారు. వేట నిషేధ భృతి పెంచుతానని హామీ ఇచ్చి మాట నిలబెట్టు-కున్నారు. జీవో 217 కూడా రద్దు చేసి మత్స్యకారుల హక్కులు కాపాడారు. వెనుకబడిన జిల్లా అంటూ విని విని విని బాధపడుతూ వచ్చా .. శ్రీకాకుళం సెట్ ఇవ్వాలంటే.. మన మైండ్ సెట్ మారాలి. సుదీర్ఘ తీర ప్రాంతంలో ఒక్క పోర్ట్ లేకపోయింది. పోర్ట్‌తో పాటు- ఎయిర్ పోర్ట్ కూడా నిర్మిస్తాం. కేంద్రంతో మాట్లాడి జెట్టీలు, హార్బర్‌లు నిర్మిస్తాం. ఏం తక్కువ మన జిల్లాకు. అన్ని వనరులు ఉన్నాయి. యువత ఉపయోగించుకోవాలి.. సహకారం అందిస్తాం' అని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు. కాగా.. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా మత్స్యకార కుటు-ంబాలకు రూ.20 వేల చొప్పున సాయం అందిచనున్నారు. సముద్రంలో వేట విరామ సమయంలో ఆర్థిక సాయం అందించనున్నారు.ఈ పథకం కింద 1,29,178 కుటు-ంబాలకు రూ.258 కోట్ల లబ్ధి చేకూరనుంది.

# ఇచ్చిన హామీలు పై పోరాటం : బాల్క సుమన్





**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

వరంగల్ ఎలుకతుర్తిలో ఆదివారం జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా బారాస అధ్యక్షుడు బాల్క సుమన్ పిలుపునిచ్చారు. శనివారం మందమర్రి మండల కేంద్రంలోనీ నాగపూర్ హైదరాబాద్ జాతీయ రహదారి బస్టాండ్ నుంచి పాల చెట్టు అనంతరం మార్కెట్ వరకు ద్విచక్ర వాహనాలతో బాల్క సుమన్, నడిపెల్లి విజిత్ రావు, కొంగల తిరుపతి రెడ్డిలతో కలిసి గులాబీ దళం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మార్కెట్ కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తెలంగాణ బొగ్గు గని కార్యాలయం వేదికగా మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ లక్షలాది మంది గులాబీ అభిమానులతో ఆదివారం జరిగే సభలో చెన్నూరు నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు. సభకు వచ్చే ప్రజల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని పది లక్షల తాగునీరు బాటిల్స్,16 లక్షల మజాకా ప్యాకెట్లు, మొబైల్ మరుగుదొడ్ల సదుపాయం, అత్యవసర అంబులెన్స్ వాహనాలు, భోజనాలు, రూట్ మ్యాప్ పూర్తి చేసినట్లు తెలిపారు. మంచిర్యాల జిల్లా నుండి పెద్ద సంఖ్యలో బస్సులను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గడిచిన పదహారు నెలల్లో చెన్నూరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని అన్నారు. రైల్వే వంతెనలు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పార్కులు, ఆసుపత్రిలను తను గతంలో తెచ్చినవి అని కోట్లాది రూపాయలు నిధులను తన ప్రత్యేక చొరవతో మంజూరు చేపించినట్లు గుర్తు చేశారు. తన హయాంలో ప్రతి మూడు నెలలకు రాష్ట్ర మంత్రులను నియోజకవర్గానికి ఆహ్వానించి అనేక అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు ఆయా పనులకు సంబంధించి నిధులు పనులు జరుగుతున్నా క్రమంలో ఇతర పనులకు ఉపయోగించి అభివృద్ధి అడ్డుకోవడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలోనీ యువతకు నలుబై ఐదు వేల ఉద్యోగాలు ఇస్తామని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చినట్లు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. వివేక్ వెంకటస్వామితో తనకు వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు లేవని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం గురించి తను ప్రశ్నించడం జరుగుతుందని చెప్పారు. కోల్ బెల్ట్ లో గంజాయి, నకిలీ విత్తనాలు, రేషన్, ఇసుక మాఫియా విచ్చలవిడిగా దందా సాగుతున్నట్లు, పాలకుల నిర్లక్ష్యంతో ఇసుక లారీల కింద పడి చనిపోతున్న అమాయక వ్యక్తుల వివరాలు తన నమోదు అవుతున్నాయి అని చెప్పారు. ప్రశ్నించిన వ్యక్తులు తమ కార్యకర్తలు అబిమానులు పై అక్రమ కేసులు నమోదు చేసి బాధ్యత గల పోలీస్ శాఖ వేడుక చూస్తుందని ఇది మంచిది కాదని అన్నారు. త్వరలో పెద్దపల్లి పార్లమెంట్ వ్యాప్తంగా తన పోరాటం ఉంటుందనీ కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజల గొంతుకగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి సంపత్, ఓరుగొండ రాజశేఖర్, బడికెల సంపత్, అబ్బాస్, బట్టు రాజ్ కుమార్, తోట సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి సభకు ఎట్లనన్న పోవాల్సిందే!

మొదటి పేజీ తరువాయి

పిడికిలెత్తిన కేసీఆర్‌కు లక్షలాది పిడికిళ్లు మద్దతు తెలిపి గులాబీ జెండాను అందుకొని పోరాటానికి సిద్ధం అయ్యాయి. రాజకీయ శూన్యత ఆవరించినప్పుడల్లా ఆ నిశ్శబ్దాన్ని ఛేదించడానికి కేసీఆర్ ఎన్నుకునే పదునైన వ్యూహం బహిరంగ సభల ద్వారా ప్రజల్ని మేలుకొల్పడం. తన ఆలోచనల్ని ప్రజల ముందర ఉంచి, వారిని పోరాటానికి సిద్ధం చేయడం, తనకున్న ప్రజా మద్దతును ప్రదర్శించడానికి కేసీఆర్ బహిరంగ సభల్ని నిర్వహిస్తూ వస్తున్నారు. సభల నిర్వహణలో కేసీఆర్ ది అందవేసిన చేయి. దేశవ్యాప్తంగా అత్యధిక మంది ప్రజల్ని సమీకరించి సభల్ని ఏర్పాటుచేసిన రికార్డు కూడా భారత రాష్ట్ర సమితికున్నది. కరీంనగర్ సింహగర్జన మొదలు కుంటే తెలంగాణ ఉద్యమంలో ప్రతి మలుపులో ప్రజల్ని మమేకం చేయడానికి కేసీఆర్ అనేక బహిరంగ సభలని నిర్వహిస్తూ వచ్చారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను, నీళ్లు, నిధులు, నియామకాల్లో దోపిడీని, భాష, సంస్కృతి పట్ల కొనసాగుతున్న అవహేళనను ప్రజలకు వివరిస్తూ, వారిని ఆలోచింపచేస్తూ కెసిఆర్ తన మాటల ద్వారానే రాజకీయాల్లో భూకంపం సృష్టించేవారు. కేసీఆర్ మాట్లాడినా, నిశ్శబ్దంగా ఉన్నా 2001 నుండి నేటివరకు ఇరవై అయిదేళ్లుగా తెలంగాణ రాజకీయాలను కానీ, మీడియా కానీ తన చుట్టే గింగిరాలు కొట్టిస్తున్న అపరరాజకీయచాణక్యుడు కేసీఆర్. అద్భుతమైన తెలంగాణ భాషలో ప్రజల్నిఆకట్టుకునే విధంగా మాట్లాడే కెసిఆర్ ప్రసంగానికి ప్రజలెప్పుడు ఉత్సాహంగా ఎదురుచూస్తూనే ఉంటారు. కరీంనగర్ సింహగర్జన తర్వాత 2002లో నల్లగొండ నగారా, 2003లో హైదరాబాద్‌లోని జింఖానా గ్రౌండులో తెలంగాణ గర్జన, 2005, 2010 సంవత్సరాలలో వరంగల్ శంఖారావం, 2009లో సిద్దిపేట ఉద్యోగ గర్జన, 2012లో సూర్యాపేట సమరభేరి ఇలా తెలంగాణ నలుమూలలా కేసీఆర్ లక్షలాది మందిని సమీకరించి బహిరంగ సభల ద్వారా తెలంగాణ ప్రజల్ని ఏకం చేస్తే ప్రయత్నం చేశారు. శిబూసోరెన్, శరద్ పవార్, జార్జ్ ఫెర్నాండేజ్, స్వామి అగ్నివేష్ లాంటి ఎంతోమంది జాతీయ నాయకుల్ని ఈ సభలకు తీసుకురావచ్చి తెలంగాణ ప్రజల్లో ఉన్న ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను వారికి అర్థం చేయించి జాతీయస్థాయిలో వారి మద్దతును కూడగట్టే ప్రయత్నం చేశారు. తెలంగాణభాషలోనే కాదుతెలంగాణ సంస్కృతిలో అంతర్భాగమైన ఉర్దూ లో కూడా కేసీఆర్ అద్భుతంగా మాట్లాడి ముస్లిం సమాజాన్ని కూడా చైతన్య పరిచేవారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అన్నిపార్టీల్ని ఒప్పించే క్రమంలోకానీ,ముఖ్యమంత్రి గా ప్రపంచ ప్రఖ్యాత కంపెనీ అధిపతులతో మాట్లాడి పరిశ్రమల్ని తీసుకువచ్చే క్రమంలో కానీ హిందీ, ఇంగ్లీష్ భాషల్లో తెలంగాణ గొప్ప తనాన్ని వివరించిన కేసీఆర్ బహుభాషా కోవిదుడు, రాజకీయ చాణక్యుడు అంతకుమించి మంచి పరిపాలనా దక్షుడు. 2024 పార్లమెంట్ ఎన్నికల సందర్భంలో మినహా కేసీఆర్ ఎక్కడా మాట్లాడలేదు. ప్రభుత్వంపై అవగాహన కల్గడానికి కాంగ్రెస్ పార్టీకి కొంత సమయం ఇవ్వాలనే ధోరణితో వేచిచూసిన కేసీఆర్ ఈ సభలో ఏం మాట్లాడతారోనని తెలంగాణ ప్రజలతో పాటు యావత్తు ప్రపంచం వేచి చూస్తున్నది. ప్రతిపక్షపాత్రలో రాబోయే రోజుల్లో ఏ విధమైన పోరాటానికి పిలుపునిస్తారో అనిఆర్ఎస్ శ్రేణులుసమరోత్సాహం తో ఎదిరిచూస్తున్నారు. ఉద్యమ పార్టీగా, అధికార పార్టీగా అనేక సభలు నిర్వహించిన భారత రాష్ట్ర సమితి ప్రతిపక్ష పార్టీగా చాలా రోజుల నిశ్శబ్దం తర్వాత నిర్వహిస్తున్న ఈ ఎల్కతుర్తి సభకు విశేష ప్రాధాన్యం నెలకొంది. ఒక వైపు తెలంగాణ రాష్ట్ర సమితిగా ఆవిర్భవించి భారత రాష్ట్ర సమితిగా రూపాంతరం చెంది విజయవంతంగా 24 ఏళ్ళు పూర్తి చేసుకొన్న పార్టీ రజతోత్సవంలోకి అడుగుపెడుతున్న సందర్భంలో కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచి పార్టీని దీవించేందుకు ఎట్లయినా వెళ్లి రావాలె ఎల్కతుర్తికి అని తెలంగాణ ప్రజానీకమంతా తయారవుతుంది. పాదయాత్రలు, సైకిల్ యాత్రలు, లారీలు,డీసీఎం లు, బస్సులు, కార్లు ఏదయితే అది దొరకబట్టుకొని ఎట్లనన్న ఎల్కతుర్తిదాక పోయి రావలెనన్న అతురత, ఆత్మీయత సన్నాహక సమావేశాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. తింటే గారెలే తినాలి వింటే కేసీఆర్ ప్రసంగమే వినాలని అనుకొంటున్న ప్రజానీకం.ఆదివారంనాడుఎల్కతుర్తి ఎల్లలునిండేలాతరలివెళ్లి తనివితీరా కేసీఆర్ మాటలు విని రావాల్సిందే!

# అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన

మొదటి పేజీ తరువాయి

అనిశ్చితికాలంలో ఆర్థిక న్యాయం, ప్రపంచ శాంతి, న్యాయంపై చర్చలు జరుగుతున్నాయి. హెచ్ఐసీసీలో భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సమ్మిట్ లో మాట్లాడటం ఎంతో ఆనందంగా ఉంది.. తెలంగాణకు ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు.. అయితే, గత పదేళ్లలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు.. అందుకే కాంగ్రెస్ పాలన మీద ప్రజలు ఎక్కువ నమ్మకాన్ని పెట్టుకున్నారని తెలిపారు. ఇక, రూ. 20 వేల కోట్లు- రైతులకు రుణమాఫీ చేశాం.. దేశంలోనే ఇది పెద్ద నిర్ణయం.. రైతు భరోసా పేరుతో రూ. 12000 ఎకరాకు ఇస్తున్నాం.. ఉపాధి హామీ కార్డు దారులకు సాయం చేస్తున్నాం.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమాజంలోని ప్రతి ఒక్కరి ఆకాంక్షలు నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. భారత దేశ చరిత్రలోనే అతి పెద్ద సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నాం.. లక్షల మంది రైతులను రుణ విముక్తుల్ని చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.అలాగే, రైతులు మద్దతు ధర కోసం గతంలో ఆందోళనలు చేసేవారు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కానీ, మేం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్దతు ధరతో పాటు- ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తున్నాం.. ఇక, ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో విద్యార్థులది కీలక పాత్ర పోషించారని చెప్పుకొచ్చారు. కానీ, వారికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. తొలి ఏడాదిలోనే 60 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం.. 5 లక్షల యువతకు రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్నాం.. ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకుని దాని ప్రకారం ముందుకెళ్లడం కాంగ్రెస్ పార్టీ విధానం అని రేవంత్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ- ఏర్పాటు-చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులను ఆహ్వానించాం.. దావోస్ నుంచి లక్ష కోట్ల పెట్టు-బడులు తెచ్చాం.. మహిళలను కోటీ-శ్వరులను చేయడమే మా అజెండాగా పెట్టు-కున్నాం.. మహిళా పారిశ్రామిక వేత్తలను బడా పారిశ్రామిక వేత్తలుగా చేయాలని ఆలోచనతో ముందుకెళ్తున్నాం.. ఆర్టీసీలో మహిళలు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం.. రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు పరిధి పెంచాం.. ఏడాదిలో రూ. 1000 కోట్లు- ఖర్చు చేశాం.. మూసి నదిని పునరుజ్జీవం చేసేందుకు కృషి చేస్తున్నాం.. మూసి పెద్ద ఎట్రాక్షన్ కాబోతుందని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు.

# ఓరుగల్లులో కొత్త చరిత్ర

మొదటి పేజీ తరువాయి

వేసుకోవాలన్నారు.పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు తరలి వచ్చే ప్రతి వాహనానికి అన్ని వైపులాగులాబీజెండాలు కట్టుకుని ఉత్సాహంగా బయలుదేరాలని కేటీఆర్ సూచించారు. ఇక, ఎండల వల్ల ఇబ్బంది లేకుండా ప్రతి బస్సులో మంచి నీళ్ల బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు, భోజన వసతులకు సంబంధించిన ఏర్పాట్లు- చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ సూచించారు. తెలంగాణ నలువైపుల నుంచి తరలి వచ్చే వాహనాలు ట్రాఫిక్ జామ్ కాకుండా ఇప్పటికే రూట్ మ్యాప్ పంపించాం.. దానికి అనుగుణంగానే ఆయా రూట్లలో సభ స్థలికి చేరుకోవాలన్నారు. సభా ప్రాంగణానికి 30 కిలోమీటర్ల దూరం నుంచి రోడ్లపై ఎక్కడ వాహనాలు నిలపరాదు.. నేరుగా సూచించిన పార్కింగ్ స్థలాలకు చేరుకొని వాహనాలను నిలపాలి.. అనేక ప్రాంతాల్లో పార్టీ వాలంటీ-ర్లు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశర చేయడానికి సిద్ధంగా ఉంటారని తెలిపారు. చారిత్రక సభలో కేసీఆర్ ప్రసంగంపై అన్ని వర్గాల్లో పెద్ద ఎత్తున ఆసక్తి నెలకొంది.. రాష్ట్ర రాజకీయాల్లో ఈ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు

మొదటి పేజీ తరువాయి

ఆరోపించారు. వాళ్ళు చెప్పిన పథకాలు ఇవ్వక పోయినా.. గతంలో ఉన్న పథకాలు అమలు చేయడం లేదన్నారు. శృతి లేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ఆదాయం తగ్గిపోయింది.. పాలన చేతకాక రేవంత్ మాట తప్పిండు.. రుణామాఫీ చేస్తానని మోసం చేసిండు.. అసెంబ్లీలో తప్పుడు ప్రకటన చేసి రైతులను మోసం చేశారు.. రైతుల కోసం పని చేసింది కేవలం కేసీఆర్ ప్రభుత్వం మాత్రమే.. కాంగ్రెస్ మోసం చేసిన తీరుకు ఈ సభకు అన్ని వర్గాల వాళ్ళు వస్తున్నారు.. కాంగ్రెస్ కు పరిపాలన చేత కాక పంటలను ఎండ బె-ల్గ÷టెంది అని హరీష్ రావు మండిపడ్డారు. అయితే, నీళ్లు లేక కాదు పాలన చేతకాక పంటలను ఎండ బెట్టింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. నీళ్లు ఉన్న పంటలు ఎండిపోయాయంటే.. ఇది చేత కానీ ప్రభుత్వం.. దద్దమ్మ ప్రభుత్వం అంటూ తీవ్రంగా మండిపడ్డాడు. ఈ ప్రభుత్వ నిర్లక్ష్యంతో మోటర్లు అన్ చేయకపోవడంతో రాష్ట్రంలో పంటలు ఎండిపోయాయి.. జనం స్వచ్ఛందంగా వచ్చే ప్రయత్నం చేస్తున్నారు.. ఇక, కేసీఆర్ సభ పైనా ప్రజల కంటే కాంగ్రెస్ నాయకులకే ఇంటె-స్ట్ పెరిగింది అని సె-టైర్ వేశారు. కేసీఆర్ ఏం మాట్లాడుతారు అని కాంగ్రెస్ నేతలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని హరీష్ రావు తెలిపారు.

# కర్రెగుట్టల్లో భారీ ఎన్ కౌంటర్!

మొదటి పేజీ తరువాయి

ఘటన స్థలి నుండి మావోయిస్టు మోస్ట్ వాంటెడ్ నేత హిడ్మా, ముఖ్య నేతలు మరి కొందరు తప్పించుకున్నట్లు కూడా ప్రచారం సాగుతుంది. అధికారిక ప్రకటన వెలువడితే కానీ వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం లేదు.

# మస్కిటో కాయిల్ పొగతో ఊపిరాడక బాలుడు మృతి

మొదటి పేజీ తరువాయి

కాస్త ఫలితం ఉంటు-న్న ఆ తర్వాత వీటికి అవి అలవాటు- పడిపోతున్నాయి. దీంతో ఎన్ని దోమల మందులు వాడినా ఫలితం ఉండటం లేదు. దోమల నివారణకు వాడే కాయిల్స్, స్ప్రేలు, లిక్విడ్స్, రెపెల్లెంట్స్ ఏదైనా సరే.. పిల్లలు గదిలో లేనప్పుడే వాడాలి. ఒకవేళ పిల్లలు ఇంట్లో ఉంటే గదిలో పెడితే వారికి అనారోగ్యం తప్పదు. దీని వల్ల దోమలు లోపలికి రాకుండా ఉంటాయి. పరుపు దగ్గర పెట్టడం వల్ల ఎంత ఘోరం జరిగిందో ఈ ఘటన చెప్పకనే చెప్పింది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
ఆదివారం 27-4-2025
03



# సమ్మర్ కోచింగ్ క్యాంప్ క్రీడల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయండి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే.**

**స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనుల పరిశీలన.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహణ లో భాగం గా క్రీడల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు.శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని ఇండోర్ స్టేడియం తో పాటు స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులను కమిషనర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి సమర్ధవంతం గా నిర్వహించడానికి తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ మే 1 నుండి ప్రారంభమయ్యే సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను సమర్ధవంతం గా నిర్వహించాలని క్రీడాకారుల కు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని 6 వివిధ రకాల క్రీడాంశాల్లో సుమారు నెలరోజుల పాటు శిక్షణ ఇవ్వనున్న నేపథ్యం లో అందుకు అవసరమైన క్రీడా సామాగ్రి తో పాటు ఏ అవసరాలు ఉన్నాయో గుర్తించి కనీస మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలని అన్నారు.అనంతరం ఇదే ఆవరణలో నూతనం గా నిర్మిస్తున్న స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులను కమిషనర్ పరిశీలించి పనుల్ని యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేసి సాధ్యమైనంత తొందరగా అందుబాటులోకి తేవాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఈ ఈ లు రవి కుమార్ మాధవి లత డి ఈ లు కార్తీక్ రెడ్డి రాజ్ కుమార్ ఏ ఈ లు రాగి శ్రీకాంత్ నరేష్ స్టేడియం సిబ్బంది భారత్ తదితరులు పాల్గొన్నారు.

# ఛాంబర్‌లలో వసతులను పునరుద్ధరించండి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

**ప్రధాన కార్యాలయం లో గల పాత భవనం లోని ఛాంబర్‌లలో**

**క్షేత్ర స్థాయి పరిశీలన**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రధాన కార్యాలయంలోని వివిధ విభాగాల ఛాంబర్ లలో దెబ్బతిన వివిధ వసతులను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. బల్దియా ప్రధాన కార్యాలయం లోని పాత భవనం లోగల వివిధ విభాగాల ఛాంబర్ లను కమిషనర్ శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి చేయాల్సిన ఏర్పాట్ల పై ఇంజనీరింగ్ అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ కార్యాలయాల్లో దెబ్బతిన్న ఫ్లోరింగ్ మరుగుదొడ్లు నీటి సరఫరా ను పునరుద్ధరించడం దెబ్బతిన్న కుర్చీలు టేబుల్స్ స్థానం లో కొత్తవాటిని సమకూర్చడం ఎలక్ట్రికల్ సంబంద సమస్యల ను పరిష్కరించడం అవసరమున్న ప్రాంతాల్లో కంప్యూటర్ ల ఏర్పాటు తదితర సమస్యలను గుర్తించి వెంటనే ఏర్పాటు చేసేలా చూడాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఈ ఈ రవికుమార్ డి ఈ లు రాజ్ కుమార్ కార్తీక్ రెడ్డి జేఏఓ లు సరిత జగదీశ్వరి సూపరిండెంట్ రావుల ఆనంద్ ఏఈ లు రాగి శ్రీకాంత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కర్రెగుట్టలో కాల్పులు కేంద్రం వెంటనే నిలిపేయాలి

**ప్రొఫెసర్ హరగోపాల్**



హనుమకొండ నీలగిరి వార్త.

పౌర హక్కుల సంఘ%శీ% ప్రజా సంఘాలు... ఆధ్వర్యంలో హనుమకొండలోని వరంగల్ ప్రెస్ క్లబ్ లో ప్రొఫెసర్ హరగోపాల్ మీడియా సమావేశం మాట్లాడుతూ ఛత్తిస్ ఘడ్ తెలంగాణ సరిహద్దులలోని కర్రేగుట్ట లో కాల్పులను కేంద్రం ప్రభుత్వం నిలిపి వేయాలి మధ్య భారతంలో ఆదివాసుల హననాన్ని ఆపాలి.ప్రజాస్వామ్య, రాజ్యాంగం అమలు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి...దేశంలో శాంతి యుత వాతావరణం... ఏర్పాటు కు కేంద్రం చర్చలు జరపాలి..విప్లవ పార్టీలు, ప్రభుత్వా ల మధ్య చర్చలు. జరిగితే అందరికీ ఉపయోగకరం మావోయిస్టు, కేంద్రం మధ్య జరుగుతున్న పోరాటంలో ఆదివాసీలు బలి అవుతున్నారు.బ్రిటిష్ కాలం నుంచి మావోయిస్టు పార్టీ ఉన్నది. ఆదివాసి ప్రజలు భయానక వాతావరణం లో ఉన్నారు.స్మశానంలో చర్చలు జరపాలని కేంద్రం అనుకుంటున్నది పోరాటం చేస్తున్న వారి తో శాంతి చర్చలు జరపాలి. మావోయిస్టు పార్టీ లేఖ లు రాసినప్పటిక్కి కర్రే గుట్ట ను వేలాది మంది తో ముట్టడించడం సరికాదు. యుద్ధం అపాలని... సమాజ కోరిక మేరకు కేంద్రం ముందుకు రావాలి.

# ప్రపంచ పశువైద్య అధికారుల దినోత్సవ శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జిల్లా కలెక్టరేట్‌లో శనివారం ప్రపంచ పశు వైద్యుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, జిల్లా పరిషత్ సీఈఓ రామ్ రెడ్డితో పాటు సంయుక్త సంచాలకులు పశు వైద్యాధి కారి డాక్టర్ బాలకృష్ణగార్లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించడమైనది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మీ సేవలు అమూల్యమైనవి "పశు సంపద దేశానికి వెన్నెముక లాంటిదని ,పశు సంక్షేమ అభివృద్ధిలో పశువైద్యుల పాత్ర అనన్యసామాన్యం– మీ సేవలు అపూర్వం మన్నారు. పశుసంక్షేమం కోసం మీరు చేస్తున్న కృషికి చాలా గొప్పదని,మూగ జీవులకు సేవా చేయడం లో మీకున్న సమయస్ఫూర్తి గొప్పదని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ పశువులకు ఉపయోగపడే శాస్త్రాన్ని చదివి మూగ జీవులకు సేవ చేసే అవకాశం మీకు లభించడం దానిని మీరు వృత్తి పరంగా కాకుండా సహృదయంతో వృత్తి ధర్మాన్ని పాటించాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారికి శాలువాతో సత్కరించి మెమెంటో జ్ఞాపిక ను ప్రదానం చేయడమైనది.ఈ కార్యక్రమంలో మామునూర్ వెటర్నరీ కాలేజి అసోసియేట్ ప్రొఫెసర్ %ణతీ%.వంశీ కృష్ణ,%ణతీ%. బాలోజీ,%ణతీ%. బి. ఎన్.రెడ్డి %ణతీ%.వెంకటేశ్వర్లు జిల్లాలోని వెటర్నరీ డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంకెక్కడి ఫార్మాసిటీ? ఇంకా అది ఉన్నదన్న భ్రమల్లోనే ఉన్నారు?

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి వ్యాఖ్యలు**

**మీరిచ్చినశక్తితోనేయాచారంనుంచి**

**ఫార్మాసిటీపారిపోయింది.**

**ఎన్నికల్లోఇచ్చినహామీనినెరవేర్చండి**

**భూభారతి సదస్సులోఎమ్మెల్యే**

**గతంలోరైతుబంధు,రైతుబీమా వచ్చేది**

**కాంగ్రెస్ వచ్చినంకరైతుభరోసాబంద్**

**ఎమ్మెల్యేతోగోడుపెట్టుకున్నరైతులు**

నీలగిరివార్త ప్రతినిధి , రంగారెడ్డి జిల్లా



గతంలో ఫార్మాసిటీ బాధిత రైతులు కన్నీరు పెట్టారు. ఆ భూతం లాంటి పరిశ్రమను మీలో చాలామంది వ్యతిరేకించారు.గత ప్రభుత్వాన్ని దించిండ్రు. అందులో ఎలాంటి అనుమానం లేదు. మీరిచ్చిన శక్తి తోనే యాచారం మండలం నుంచి ఫార్మాసిటీ పారిపోయింది. ఇంకా ఫార్మాసిటీ ఉన్నదన్న భ్రమలో చాలా మంది ఉన్నరు. ఇక ఫార్మాసిటీ భూతమే ఉండదు. ఉంటే గింటే కాలుష్యంలేని ఇండస్ట్రీలు ఉంటయి. ఒకవేళ ఫార్మా ఉంటే మల్‌రెడ్డి రంగారెడ్డి గతంలో కంటే మీకు ఎక్కువగా అండగా ఉంటడు.ఇవీ ఫార్మాసిటీపై సాక్షాత్తూ అధికార కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నంఎమ్మెల్యే మల్‌రెడ్డిరంగారెడ్డి చేసిన వ్యాఖ్యలు. యాచారం మండల కేంద్రంలో జరిగిన భూభారతి అవగాహన సదస్సు వేదికగా అధికారికంగా ఆయన ఈ మేరకు కుండబద్దలు కొట్టారు. అయితే, ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో ఫార్మా సిటీ రద్దుపై ఎలాంటి అధికారిక నిర్ణయం తీసుకోలేదని లిఖితపూర్వకంగా సమాధానం చెప్పింది. కానీ అధికార పార్టీ ఎమ్మెల్యే మాత్రం అసలు ఫార్మా సిటీ ఇంకా ఉందనుకోవడం భ్రమ అని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఫార్మా రైతులతోనే కాదు,అత్యున్నత న్యాయస్థానం తో ప్రభుత్వం దోబూచులాడుతున్నదని దీన్నిబట్టి స్పష్టమవుతున్నది.

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని యాచారం మండల కేంద్రంలో ఉన్న సాయి శరణం ఫంక్షన్ హాల్‌లో ఆర్డీవో అనంతరెడ్డి అధ్యక్షతన భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఫార్మా రైతులు ఆందోళనలు చేస్తారేమోనని పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి మేడిపల్లి, నానక్‌నగర్, తాటిపర్తి, కుర్మిద్ద గ్రామాలకు చెందిన ఫార్మా బాధిత రైతులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు ముందుగానే రైతులతో మాట్లాడారు. సమావేశంలో ఎలాంటి ఆందోళన చేయొద్దని, సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లేందుకు నేరుగా ఆయనతో మాట్లాడిస్తానని హామీ ఇచ్చి వారిని బయటకు తీసుకెళ్లారు.

సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెల్యేను రైతులు ఫంక్షన్ హాల్ బయటే చుట్టుముట్టారు. రెవెన్యూ రికార్డుల్లో తమ భూములు టీజీఐఐసీ పేరిట ఉన్నాయని, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఫార్మా సిటీని రద్దు చేసి, తమ భూముల్ని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కోరారు. 2,250 ఎకరాలను ఆన్‌లైన్‌లో రైతుల పేర్ల మీదికి ఎక్కించాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల పేర్లు ఆన్‌లైన్‌లో లేనప్పటికీ రైతుబంధు, రైతు బీమా, పంట నమోదు ప్రక్రియ కొనసాగిందని గుర్తుచేశారు.కానీ,కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తమకు రైతు భరోసా అందడం లేదని వాపోయారు. తాము భూములను సాగు చేసుకుంటున్నా రికార్డుల్లో మాత్రం ఎలాంటి పంటలు వేయనట్టుగా చూపిస్తున్నారని ఫార్మా వ్యతిరేక పోరాట సమితి నాయకుడు కానమోని గణేశ్ వివరించారు. రైతులు చెప్పినదంతా విన్న ఎమ్మెల్యే ఈ సమస్యపై సమావేశంలో మాట్లాడుకుందామని రైతుల్ని లోపలికి తీసుకువెళ్లారు.రైతు సమస్యలపై మౌనం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమావేశంలో మాట్లాడుతూ అసలు ఫార్మా సిటీ లేదని పేర్కొన్నారు. ఫార్మా సిటీ ఉన్నదనే భ్రమ నుంచి రైతులు బయటకురావాలని సూచించారు. అయితే,రైతుల సమస్యలపై మాత్రం పల్లెత్తు మాట మాట్లాడలేదు. ఆన్‌లైన్‌లో తమ భూముల్ని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని, అదీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకే చేపట్టాలని రైతులు కోరగా ఆ అంశాన్నేఎమ్మెల్యే ప్రస్తావించలేదు ధరణి, గత ప్రభుత్వం అంటూ సుదీర్ఘ ప్రసంగం చేసి, అసలు విషయాలను ప్రస్తావించకుండానే ప్రసంగాన్ని ముగించారు. దీంతో రైతులు తమ సమస్య పరిష్కారం మాటేమిటని అడుగుతుండగా ఎమ్మెల్యే అక్కడి నుంచి వెళ్లిపోయారు.

# గులాబీ పండుగకు సర్వం సిద్ధం..

**చరిత్రలో నిలిచిపోయేలా బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ**

**స్వరాష్ట్రం కోసం పుట్టిన జెండా..**

**పోరాడి సాధించిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన జెండా..**

**తెలంగాణ ఆత్మగౌరవ జెండా మన గులాబీ జెండా**

**ఊరు వాడా ఉప్పెనలా కదులుదాం..**

**ఓరుగల్లు మహా సభను విజయవంతం చేద్దాం.**

**కాంగ్రెస్ పార్టీ ద్రోహాన్ని ప్రజల సమూహంగా నిలదీద్దాం**

**రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ**

**చరిత్ర సృష్టించాలన్నా..చరిత్ర తిరగరాయాలన్నా..కేసీఆర్ కే సొంతం**

**మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్,మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్..**

నీలగిరి వార్త, కోదాడ, సూర్యాపేట జిల్లా.....





రాష్ట్రంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా బీఆర్ఎస్ పార్టీ అండగా నిలిచింది. ప్రతిపక్షంలో ఉన్నా.. ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్నా నాయకుడు కేసీఆర్ అని మాజీ ఎమ్మెల్యే , బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్, మాజీ ఎంపీ, జిల్లా పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్‌లు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని గడపగడపకు వెళ్లి బొట్టుపెట్టి బిఆర్ఎస్ సభకు హాజరుకావాలని కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ గారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... రేవంత్ సర్కార్ లోపాలను ఎప్పటికప్పుడు ఎత్తిచూపుతూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నమన్నారు.అసెంబ్లీ ఎన్నికల తరువాత పార్టీ కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ ప్రజల్లో ఆత్మ విశ్వాసం నింపడంలో ముందు వరుసలో ఉంటుందని ఆయన అన్నారు.రేవంత్ రెడ్డి ఇంకా ప్రతిపక్షంలోనే ఉన్నట్లుగా భావిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆవిర్భవించి, ఆ లక్ష్యాన్ని సాకారం చేసి, నిన్న అధికార పార్టీగా రాష్ట్రాన్ని పదేండ్ల పాటు సుభిక్షంగా, సుఖ, సంతోషాలకు ఆలవాలంగా నిలబెట్టి, నేడు ప్రతిపక్ష పార్టీగా 16 నెలలుగా తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం ప్రభుత్వ దుర్మార్గాన్ని అడుగడుగునా చీల్చి చెండాడుతూ తెలంగాణ ప్రాంత ప్రయోజనాలే ఆశగా, శ్వాసగా కేసీఆర్ నాయకత్వాన రజతోత్సవం జరుపుకొంటున్న వేళ చరిత్రాత్మకమైన భారీ బహిరంగసభకు భారీగా తరలిరావాలని అన్నారు.చరిత్రలో అనేక సందర్భాల్లో తెలంగాణకు ద్రోహం తలపెట్టిన, ఇప్పటికీ తలపెడుతూనే ఉన్న కాంగ్రెస్ పార్టీ ద్రోహాన్ని ప్రజా సమూహంగా నిలదీద్దాం వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పైడిమర్రి సత్యబాబు, ఏలూరి వెంకటేశ్వరరావు, అరె లింగారెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు నయుం, కౌన్సిలర్లు అల్వాల వెంకట్, మేదర లలిత, చింతల నాగేశ్వరరావు, యూత్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, పట్టణ నాయకులు కర్ల సుందర్ బాబు, సుంకర అభి నాయుడు, సంగిశెట్టి గోపాల్, ఉపేందర్ గౌడ్, తాజ్, ఉపేందర్ యాదవ్, తుపాకుల భాస్కర్, బొజ్జ గోపి, కాసాని మల్లయ్య గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.**

**ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య,తదితరులు.**

హనుమకొండ నీలగిరి వార్త.




హనుమకొండ: భూ సమస్యలు పరిష్కరించేందుకు భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేద్రంలోని జి ఎస్ ఆర్ ఫంక్షన్ హాలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు.

ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. గ్రామాల కూడలిలలో ఆ గ్రామంలోని రైతుల భూముల విస్తీర్ణం వివరాలు తెలియజేసే విధంగా ఫ్లెక్సీ ని ఏర్పాటు చేస్తారని అన్నారు. భూభారతి చట్టం ద్వారా పారదర్శకంగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ధరణి వచ్చిన తర్వాత కాస్తు కాలం తీసేయడంతో భూ సమస్యలు వచ్చాయని అన్నారు. రాష్ట్రంలో భూభారతి చట్టాన్ని నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టారని, ఈ చట్టంపై రైతులు ప్రజలకు అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవగాహన సదస్సులలో రైతులు ప్రజలు సూచించిన అంశాలను కూడా క్రోడీకరించి చట్టంలో పొందుపరిచి మరింత పటిష్టంగా చేసేందుకు చర్యలు చేపడుతుందన్నారు. మే ఒకటవ తేదీ నుండి 18వ తేదీ వరకు ప్రతి జిల్లాలోని ఒక మండలంలో పూర్తిస్థాయిలో మరొకసారి సర్వే జరుగుతుందని, హనుమకొండ జిల్లాలో నడికూడ మండలాన్ని ఎంపిక చేశారని తెలిపారు. ఇచ్చిన హామీల లో భాగంగా సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ను ప్రభుత్వం అందిస్తుందని, రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిందన్నారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇది ప్రజా ప్రభుత్వమని, ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వం గౌరవిస్తుందన్నారు.

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టం భూభారతి గురించి రైతులు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అవగాహన సదస్సు హాజరైన రైతులు ప్రజలు తమ తమ గ్రామాల్లో భూభారతి చట్టంలోని అంశాలను తెలియజేస్తూ అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా వివిధ రకాల భూ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.

అవగాహన సదస్సులో ముందుగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను ఫోర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా ఆ వివరాలను పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ రైతులు ప్రజలకు చదివి వినిపించారు.

భూభారతి చట్టానికి సంబంధించిన అంశాలను ముద్రించిన కరపత్రాలను రైతులకు ప్రజలకు పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాల రైతులు, ప్రజలు భూ సమస్యల గురించి ప్రస్తావించగా వాటికి భూభారత్ చట్టంలోని మార్గదర్శకాలు ద్వారా పరిష్కారానికి ఉన్న మార్గాలను తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సునంద, స్థానిక తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, పీ ఏ సి ఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, అధికారులతో పాటు వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పశువైద్య దినోత్సవ సంబరాలు

**ముఖ్య అతిథి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య,జిల్లా అధ్యక్షులు గోపాల్**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఏప్రిల్ 26:

మెదక్ జిల్లా సమీకృత కలెక్టరే ట్ కార్యాలయంలోని జిల్లా పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో శనివారం ప్రపంచ పశువైద్య దినోత్సవం సందర్భంగా జిల్లా పశువైద్య ఉద్యోగుల అధ్యక్షుడు బి.గోపాల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపు కున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రపంచంలోనే ప్రసిద్ధి గాంచిన కాకతీయ కాలంనాటి నుండి నేటి వరకు పశు జంతువులను ప్రతి ఇంటింటా ఉత్తమంగా పెంచుకుంటూ పశువులకు ఎలాంటి రోగ నిరోధ కాలు రాకుండా 24 గంటలు అందుబాటులో ఉంటూ వాటిని కాపాడడానికి పశుసంవర్ధక శాఖ ఉద్యోగ సిబ్బంది చాలా శ్రద్ధ తీసుకున్నారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. పశువులపై మూగ జంతువుల పై ఎవరైనా కఠినంగా వ్యవహ రించవద్దని అన్నారు.పశు సంరక్షణ కాపా డాలని వారు సూచించారు.మానవాళి కోసం పశువులు మనకు ఆధారమని ఆన్నారు.ఈ కార్యక్రమంలో పశువైద్య కార్యవర్గం సిబ్బంది ఫజల్ శివాజీ,మహమ్మద్ సలావుద్దిన్, సతీష్, సురేష్, నవీన్, రాకేష్,భూపతి, కార్యాలయ సిబ్బంది యాదయ్య,అజహర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లింల సంక్షేమం కోసమే వక్ఫు బోర్డు సవరణ బిల్లు: బిజెపి నాయకులు



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

బిజెపి కేంద్రంలో తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు పేద ముస్లింల అభివృద్ధి కోసమే, దేశంలో రైల్వే భూ ములు వందల వేల ఎకరాల భూమి వక్ఫ్ చేతిలో ఉందని 77 వేల ఎకరాల తెలంగాణలో ఉన్నాయన్నారు. తమిళనాడు రాష్ట్రంలో తిరువలపల్లి అనే ఊరు మొత్తం అక్రమనంలో ఉంది, భూమిల నుండి భారతదేశం మొత్తం కేవలం 160 కోట్ల ఆదాయాన్ని మాత్రమే ఉత్సవాలు చూపిస్తున్నారని పేర్కొన్నారు పార్లమెంట్లో ఈ వక్ఫ్ సవరణ అనంతరం 12 వేల కోట్ల ఆదాయాన్ని భారత ప్రభుత్వం ఈ దేశం లో ఉన్నటువంటి పేద ముస్లింల అభివృద్ధి కోసం వినియోగిస్తామని చెప్పి ఈ మాట ఇవ్వడం జరిగింది. వక్ఫ్ భూములు కేవలం ముస్లిం అగ్ర నాయకుల చేతుల్లో మాత్రమే ఉన్నాయి. వీరు మాత్రమే ఈ భూముల నుండి ఆదాయాన్ని పొందుతున్నారు .ఈభూముల ప్రభుత్వం పరం చేస్తూ వక్ఫ్ ఆస్తుల నుండి వచ్చిన ఆదాయాన్ని దేశ అభివృద్ధి కోసం పేద ముస్లింలు అభివృద్ధి కోసం వినియోగిస్తారని పేద ముస్లింలు గురించి ఆధైర్య పడవద్దు అని పలు రాష్ట్రాల్లో బిల్లు గురించి తెలిసినటువంటి ముస్లింలందరూ మోడీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ వక్ఫ్ భూముల నుండి లాభపడి వారు మాత్రమే పనికట్టుకుని ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తున్నారు పేద ముస్లిం ప్రజలు ఇది గమనించగలరు ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ మర్రి బాలకిషన్ ,బిజెపి మండల అధ్యక్షులు నర్సింలు, బిజెపి పట్టణ అధ్యక్షులు రాజేష్,మండల ప్రధాన కార్యదర్శి నరేష్ పికె, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు శంకర్, బిజెపి నాయకులు పేలాల రాములు, శివ, గజనంద్, పండరి పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ వేములవాడలో బిఆర్ఎస్ పార్టీ కొవ్వొత్తుల నివాళి




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో లోని అమరవీరుల స్తూపం వద్ద జమ్ముకశ్మీర్లోని పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ కొవ్వొత్తుల నివాళి అర్పించారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ అమాయకు లపై దాడులు జరపడం చాలా బాధాకరమన్నారు. కాశ్మీర్ లోని ఉగ్రదాడిలో మరణించిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నామన్నారు దాడిలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఈ దాడి చేసిన ఉగ్రవాదులను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ దాడికి బాధ్యత వహిస్తున్న ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. కేంద్రం ఎటువంటి సంకోచం లేకుండా కఠినంగా వ్యవహరించాలనీ కోరుతు మృతుల కుటుంబాలకు సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు వారి వెంట సీనియర్ నాయకులు పట్టణ మాజీ కౌన్సిలర్లు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## యువజన విభాగం అధ్యక్షుని సన్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:-

కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులుగా నియమకమైన పెన్సిల్ వార్ శ్రీకాంత్ ని శాలువాతో సత్కరించిన తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు , ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి బాలచంద్రం , చీటి పండు , ఆకుల గోపి , అరిమిషట్టి కళ్యాణ్ , జిల్లాల్ల నర్సింలు పిప్పరీ చందు .

## ఆర్థిక విధ్వంసం సృష్టించి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది: బిఆర్ఎస్

**.యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య**

**.యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మండ సుమన్ గౌడ్**



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లపాటు పాలించిన %దీ=ా% పార్టీ నాయకులు అధికారం కోల్పోయిన తర్వాత మతిస్థిమితం లేకుండా వ్యవహరిస్తూ ఒకపక్క ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతిష్టాత్మక నిర్ణయాలకు అడ్డుపడుతూ తెలంగాణ వ్యతిరేకులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు బి ఆర్ ఎస్ వాటికి రజతోత్సవ సభ పేర్లతో హంగామా సృష్టిస్తున్నారు ఇదంతా రాజకీయా లబ్ధి కోసమే ఉనికి కాపాడు కోవడం కోసం వ్యక్తిగత స్వప్రయోజనాల కోసమే ఈ రజతో త్సవాలు తప్ప ప్రజలకు గాని తెలంగాణ రాష్ట్రానికి ఎటువంటి లాభం చేకూరదని తెలంగాణ ప్రజలు నిర్మించిన ఉద్యమంలో ఎన్నో పోరాటాల ఫలితం ఎందరో త్యాగజనుల కృషి విద్యా ర్థులు యువకులు మేధావులు సకలజనులు ఉద్యమించి తెచ్చిన తెలంగాణలో కెసిఆర్కు తెలంగాణ ప్రజలు అధికారం ఇస్తే తెలంగాణ అమరవీరులను విస్మరించి యావత్తు తెలంగాణ ప్రజలను గాలికి వదిలేసి రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడు కెసిఆర్ కుటుంబం ఇం టిల్లిపాది అధికారాన్ని అనుభవించారు తెలంగాణ రాష్ట్రం ఏర్ప డితే రాష్ట్రానికి దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని నేను రాష్ట్రాని కి కాపల కుక్కలాగా ఉంటానని చెప్పి దళితులను మోసం చేశాడు దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేయ డంలో బి ఆర్ ఎస్ పార్టీ పూర్తిగా విఫలమైంది రాష్ట్రవ్యాప్తంగా దళిత బంధు అమలు చేయలేక దళిత సమాజాన్ని నిరాశ పరిచారు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఎస్సీ ఎస్టీ బిసి ప్రజలు పదేళ్లపాటు ఎదురు చూసి నిరాశకు గురైనారు ఈ రోజు అధికార దాహం కోసం ప్రజలను మళ్లీ మభ్యపెట్టడానికి 25వ రజతోత్సవ సభ పేరుతో ప్రజల్ని మోసం చేయడానికి కెసిఆర్ మళ్లీ వస్తున్నాడు రాష్ట్రమంతట ఎన్ని సభలు పెట్టినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదు మరో 20 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుంది ఇది ప్రజా ప్రభుత్వం హుస్నాబాద్ గడ్డ ఎప్పటికీ కాంగ్రెస్ కంచుకోట ఇక్కడ మీరు ఎన్ని సభలు పెట్టిన ఎగిరేది కాంగ్రెస్ జెండానే హుస్నాబాద్ బాదుషా పొన్నం ప్రభాకర్ గౌడ్ ఇక్కడ కేసీఆర్ కుటుంబం పోటీ చేసిన ఇక్కడ గెలిచేది కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు అంతేకాకుండా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి గారిపై తప్పుడు అసత్య ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంటనే క్షమాపణలు చెప్పాలి లేకపోతే యూత్ కాంగ్రెస్ నాయకులు మీ బిఆర్ఎస్ నాయకులను రోడ్లపై తిరుగనియమని యూత్ కాంగ్రెస్ పక్షాన హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మండ. సుమన్ గౌడ్.

## జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

నిర్దేశిత సమయంలో టిజిఐ పాస్ అనుమతులు జారీ చేయాలి...కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

రాజన్న జిల్లాలో త్వరగా పరిశ్రమలు స్థాపించి యువతకు ఉ పాధి కల్పించేందుకు టిజిఐపాస్ కింద వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలో జారీ చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంభందిత అధికారులను ఆదేశించారు సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించి పరిశ్రమల స్థాపన టిఎస్ఐ పాస్ టి ప్రైడ్ పై సంభందిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ జిల్లాలో టీజి ఐపాస్ విధానం అమలవుతున్న తీరును ఆరా తీశారు. జిల్లాలో పరిశ్రమల అనుమతుల దరఖాస్తులను సకాలంలో జారీ చేయాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు సంబంధించి వచ్చిన 27 ప్రతిపాదనల లో 21 ప్రతిపాదనలకు వివిధ శాఖల వారు జారీ చేసిన అనుమతులను కలెక్టర్ సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న 6 ప్రతిపాదనలు సైతం తక్షణమే సమీక్షించి వెంటనే అనుమతులు జారీ చేయాలని జారీ చేసిన అనుమతులు ఆన్ లైన్ లో ప్రతిభంబించేలా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు జిల్లాలో టీ ప్రైడ్ పథకం క్రింద మంజూరు చేసిన 42 యూనిట్లు ఫైల్స్ సంపూర్ణ వివరాలు అందించాలని అన్నారు. టీ ప్రేడ్ క్రింద అందించిన ట్రాక్టర్లను గతంలో అక్రమ ఇసుక రవాణాకు వాడుతున్నారని భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలని అన్నారు పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అక్రమ ఇసుక రవాణా కేసులు ఏ ట్రాక్టర్ల పైన ఉన్నాయి వాటికి ట్రీ ప్రైడ్ కింద ఏదైనా సబ్సిడీ ప్రతిపాదన చేశామా పరిశీలించి నివేదిక అందించాలని అన్నారు ఈ సమావేశంలో జి.ఎం. పరిశ్రమల శాఖ టి.హన్మంత రావు టిజిఐఐసి జోనల్ మేనేజర్ మహేశ్వర్ ట్రాన్స్పోర్ట్ అధికారి లక్ష్మణ్ ఈడి ఎస్సీ కార్పొరేషన్ డి.స్వప్న ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబలి మరియు చలివేంద్రం కేంద్రమును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తేదీ. 26.04.2025 టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వ ర్యంలో జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మరియు టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి అధ్య క్షతన జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ మరియు ఇంచార్జ్ అదనప కలెక్టర్ చందర్ నాయక్ ముఖ్య అతిథులుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు ఏర్పాటు చేసిన అంబలి మరియు చలివేంద్రం కేంద్రమును కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది.అనంతరం ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ , కామారెడ్డి కలెక్టరేట్లో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరుగుతుందని ఇట్టి సందర్భంగా పలు సమస్యలపై ఫిర్యాదు చేయడానికి వచ్చే ప్రజలకు టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం మరియు అంబలి కేంద్రం వారి యొక్క దాహం తీర్చడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని అదేవిధంగా టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో చలివేంద్రం మరియు అంబలి కేంద్రం ఏర్పాటు చేయడం అనేది చాలా గొప్ప విషయమని అదేవిధంగా ఇట్టి కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తున్న టిఎన్జీవోస్ సంఘానికి అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చలివేంద్రం మరియు అంబలి కేంద్రం ను టీఎన్జీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం టీఎన్జీవోస్ జిల్లా శాఖ యొక్క ఆనవాయితీగా వస్తుందని..

ఇట్టి చలివేంద్రం మరియు అంబలి కేంద్రం ఏర్పాటు చేయడానికి ప్రోత్సహిస్తున్న జిల్లా కలెక్టర్కి మరియు అధికారు లకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి, కార్యదర్శి ఎం నాగరాజు, సహాధ్యక్షులు ఎం. చక్రధర్, కోశాధికారి ఎం. దేవరాజు, ఉపాధ్యక్షులు యు. సాయిలు, జె. శ్రావణ్ కుమార్, బి లక్ష్మణ్, రాజమణి, బి రాజేశ్వర్ మరియు ఎంసీ పోచయ్య.. జాయింట్ సెక్రెటరీలు రమణ, ఖదీర్, రాజమణి మరియు రాజారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సంతోష్ కుమార్, కల్చరల్ సెక్రెటరీ రాజ్ కుమార్, ఈసీ మెంబర్ శ్రీకాంత్, సాయినాథ్ మరియు అశ్వాక్,కామారెడ్డి అర్బన్ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి మరియు సృజన్ రెడ్డి మరియు వారి కార్యవర్గ సభ్యులు..ఉపాధ్యక్షులు ఎం కిషన్,టి ఏ ఎం ఎస్ ఏ రాష్ట్ర కోశాధికారి కె.శివకుమార్ మరియు సమీకృత జిల్లా కార్యాలయపు ఉద్యోగులు పాల్గొన్నారు.

## శాత్రజుపల్లి సిఎస్ఐ చర్చి ఆవరణలో పహాల్గాంలో ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మశాంతి చేకురాలని క్రొవ్వత్తులతో ర్యాలి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాద్యాక్షులు సంగ స్వామి యాదవ్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణం శాత్రజుపల్లి సిఎస్ఐ చర్చి ఆవరణలో మొన్నటి రోజు జమ్ము కాశ్మీర్లోని పహాల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన 26 మంది భారతీయులకు ఆత్మశాంతి చేకురాలని క్రొవ్వత్తులతో ర్యాలిని నిర్వహించి నివాళులు అర్పించడం. జరింగింది ఇట్టి కార్యక్రమానికి హాజరైనవారు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాద్యాక్షులు సంగ స్వామి యాదవ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశం కిషన్ తంపుల అంజయ్య లింగంపెల్లి కిరణ్ నాగి సంతోష్ చందనం శ్రీను గూడిసె లక్ష్మిరాజం మూలె కిశోర్. ఈ ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మినారాయణ చెర్ల రమేష్ చర్చిపాస్టర్ మరియు గ్రామప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఉగ్ర దాడికి నిరసనగా దస్తావేజు లేఖరుల కార్యాలయాలు బంద్





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ దస్తావేజు లేఖరులు శనివారం రోజున పహల్గాం ఉగ్ర దాడిని నిరసిస్తూ ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి శ్రద్ధాంజలి ఘటించి తమ విధులను బహిష్కరించారు ఈ సందర్భంగా దస్తావేజు లేఖరుల అధ్యక్షులు చేట్టిపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ అమాయకులైన టూరిస్టులను అత్యంత దారుణంగా చంపడం దుర్మార్గమైన చర్య అని భారతదేశంలో టెర్రరిజానికి తావు లేదని ఇటువంటి ముష్కరులకు కేంద్ర ప్రభుత్వం తగిన విధంగా బుద్ధి చెప్పాలని మన దేశంలో ఇటువంటి సంఘటనలు మరో మారు జరగకుండా కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ ని అణచివేయాలని భారతీయుల రక్షణకు ప్రతి ఒక్కరం ఐకమ త్యంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మచ్చ కిషన్ రాజయ్య కల్లపెల్లి శేఖర్ లింగాల సుదర్శన్ పంపరి నాగరాజు ఎర్రం సంతోష్ క్రాంతి భరత్ జలంధర్ సృజన్ వినయ్ మహేష్ తదితరులు దస్తవీలేఖరులు పాల్గొన్నారు.

## మదన్ మోహన్ ట్రస్ట్ ఉచిత అంబులెన్స్ సర్వీస్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన లావణ్య పాము కాటుకు గురి కావడంతో వెంటనే మదన్ మోహన్ ట్రస్ట్ సభ్యులకు సంప్రదించగా వెంటనే స్పందించి మదన్ మో హన్ ట్రస్ట్ అంబులెన్స్లో ఎల్లారెడ్డి గవర్నమెంట్ హాస్పిటల్ నుండి ఎల్లారెడ్డిపేట అశ్విని హాస్పిటల్కి తరలించడం జరి గింది. బాధితులు ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ కు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.

## ఎల్లారెడ్డి నియోజకవర్గ పేద ప్రజలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-


VEMULA SRINIVASULU, LLM., MBA., O.S.D. TO CHIEF MINISTER GOVERNMENT OF TELANGANA

CHIEF MINISTER'S OFFICE

వైద్యానికి ఎల్వోసి రూ 2.50 లక్షల ఆర్థిక సహాయం అందిం చిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ .ఎల్లారెడ్డి నియోజక వర్గం ఎల్లారెడ్డి మండల కేంద్రానికి చెందిన మంజుల గారికి అనారోగ్యం తో బాధపడుతూ ఆపరేషన్ తప్పనిసరి అని వైద్యులు వెల్లడించారు. ఆర్థిక ఇబ్బం దులతో బాధపడుతున్న మం జుల కుటుంబసభ్యులు ఎల్లా రెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకురాగా. మదన్ మోహన్ వెంటనే స్పం దించి ప్రభుత్వం తరపు నుండి చికిత్స నిమిత్తం 2,50,000 రూపాయల ఎల్ఓసి ఇవ్వడం జరిగింది.

## ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ పార్టీ రజోత్సవ సభకు గులాబీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బిఆర్ఎస్ పార్టీ వేములవాడ బిఆర్ఎస్వి నాయకులు పోతు అనిల్ కుమార్



వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజో త్సవ సభకు ఉద్యమ స్ఫూర్తితో ,ప్రజలు, గులాబీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ అర్బన్ మం డలం బిఆర్ఎస్వి నాయ కులు పోతు అనిల్ కుమార్ అన్నారు. శనివారం ఈ సం దర్భంగా వారు మాట్లా డుతూ గత పది సంవత్స రాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేసిందన్నారు చల్మెడ నాయకత్వంలో వేముల వాడ నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ అన్ని మండల ప్రజా ప్రతినిధులు యువజన సంఘం నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొవాలని తెలిపారు.

# ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే జయప్రదం చేద్దాం

### టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి



నీలగిరి వార్త,హుజూర్ నగర్

ప్రపంచ కార్మిక వర్గానికి పండగ రోజు మేడే ఒకటో తేదీన 1857 సంవత్సరం అమెరికాలోని చికాగో నగరంలో 12 గంటల నుండి 15 గంటలు వెట్టి చాకిరి చేయిస్తున్న శ్రమ దోపిడి దారులకు పనికి వ్యతిరేకంగా 8 గంటలు పని విధానం కొరకు జరిగిన పోరాటంలో బూర్జువా ప్రభుత్వం జరిపిన కాల్పుల్లో అమరులైన కార్మిక వర్గానికి గుర్తుగా చేసుకోవటమే మేడే అని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి గుర్తు చేశారు.

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని పరిశ్రమ ప్రాంతం కార్మికులతో శీతల రోషపతి మాట్లాడుతూ నాడు జరిగిన పోరాటం 160 సంవత్సరాలు అవుతున్నా ప్రపంచ వ్యాప్తంగా ముఖ్యంగా భారతదేశంలో శ్రమ దోపిడీ ఇంకా జరుగుతూనే ఉందని, కష్టానికి తగిన ఫలితం ఇవ్వటంలో పరిశ్రమ యాజమాన్యం ముందుకు రాకపోవడం, పరిశ్రమల మీద కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హాజమాయిసి లేకపోవటంతో కనీస వేతనం 26,000 వేల రూపాయలు ఇవ్వకపోవడం,శ్రమను దోచుకుంటున్నారని అన్నారు.మే 1వ,తేదీన జరిగే మేడే ప్రదర్శనలు అన్ని వర్గాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు శీతల రోషపతి. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి సీనియర్ నాయకులు గుండె పోయిన వెంకన్న యాదవ్,బాబు,రామయ్య, వెంకన్న,మణి,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# వందే గురు పరంపరామ్ పద్య కృతి పుస్తకం ఆవిష్కరణ



నీలగిరి వార్త కోదాడ సూర్యాపేట జిల్లా...

ది.26 4 2025 శనివారం సాయంత్రం ఐదు గంటలకు కోదాడ పెన్షనర్ సంఘం నందు శ్రీ రామ కవచం వెంకటేశ్వర్లు గారు రచించిన వందే గురుపరంపరం అనే పద్య కృతిని శ్రీ రావిళ్ళ సీతారామయ్య గారు రాష్ట్ర పెన్షనర్ సంఘం ఉపాధ్యక్షులు ఆవిష్కరించారు. ఇట్టి పుస్తకాన్ని సంస్కృత ఉపన్యాసకులు శ్రీ వడ్డేపల్లి శ్రీనివాస్ రావు గారు సమీక్ష చేశారు. ఇట్టి సభకు విశ్రాంతి తెలుగు లెక్చరర్ శ్రీ మంత్రి ప్రగడ భర్త రావు సభాధ్యక్షత వహించారు. ఇట్టి సభలో మాజీ శాసనసభ్యులు శ్రీ వేనేపల్లి చందర్ రావు గారితో పాటు డాక్టర్ సుబ్బారావు గారు స్థానిక వైద్యులు మరియు ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ నాగు బండి రంగా గారు మరియు కొండపల్లి శేష ప్రసాద్ గారు ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ గారు సభలో పాల్గొన్నారు. రచయిత కావటం పూర్వజన్మ సుకృతమని, రచన చేయటం అందరికీ సాధ్యం కాని పని అని ప్రతి రచనలోనూ కవి సమాజ అభ్యుదయం, లోకహితం కోరుకుంటారని ఇలా రచనలు చేయడం వలన పుస్తకాలు ప్రజలు చదవడం వలన సమాజంలో శాంతి అహింస పరస్పర సహకారం వర్ధిల్లుతుందని వక్తలు తెలియపరిచారు. చివరిగా శ్రీ రామ కవచం వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ తనది ఇది పదవ పుస్తకమని,, తన మనసులోని భావాలను ముఖ్యంగా నా అభివృద్ధికి తోడ్పడిన గురువులకు మరియు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ కావ్యాన్ని వెలువరించా నని సంఘంలో శాంతి అభ్యుదయం ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నానని రచయిత తెలియజేశారు. ముందుగా సభా పరిచయాన్ని పుప్పాల కృష్ణమూర్తి గారు చేయగా వందన సమర్పణ శ్రీ వేనేపల్లి శ్రీనివాసరావు గారు చేశారు. పిదప శ్రీ రామ కవచం వెంకటేశ్వర్లు గారు తాను ఎవరికైతే గతంలో పుస్తకాలను అంకితం ఇచ్చారు వారిని సన్మానించారు. శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు దంపతులు ను సాహిత్య అభిమానులు మరియు వారి బంధుమిత్రులు పెద్ద ఎత్తున సన్మానించారు.ఇట్టి కార్యక్రమం లో పట్టణంలోని ప్రముఖులు, కవులు, రచయితలు సాహితీ మిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

# బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



నీలగిరి వార్త /ఏప్రిల్ 26/ నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

మాడుగులపల్లి మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు రెడ్డిపాక శివరాజు, గాదె మధుసూదన్ రెడ్డి, బొమ్మకంటి గణేష్, దొలం మహేష్ ఈ నలుగురు ముఖ్యమైన నాయకులు స్థానిక తాజా మాజీ సర్పంచ్ మారుతి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు.. ఈ సందర్భంగా వారికి బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి మాజీ ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు.. కార్యక్రమంలో %దీ=చా% పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు..

# భూ సమస్యలను పరిష్కరించుకునేందుకే భూభారతి చట్టం :కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్





నీలగిరి వార్త పాలకీడు

రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన నూతన భూ భారతి చట్టం ద్వారా సాదాబైనామా దరఖాస్తుదారుల సమస్యలు పరిష్కారం అవుతాయని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. శనివారం పాలకవీడు మండలంలోని గుడుగుంట్లపాలెం గ్రామంలో రైతు వేదికలో భూ భారతి చట్టంపై అవగాహన సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ. భూ భారతి చట్టం ద్వారా అధికారులకు మార్పులు చేర్పులకు అవకాశం ఉంటుందని తెలిపారు. 2014 ముందున్నటువంటి సాదా బైనామా లబ్దిదారుల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. భూ భారతి చట్టం ద్వారా ప్రతి రైతుకు భూధార్ కార్డు అందజేయడం జరుగుతుందని చెప్పారు.

గ్రామాల్లో భూ సమస్యలు లేకుండా చూసే విధంగా ఏర్పాటు చేసిన చట్టమే భూ భారతి చట్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, ఎంపీడీఓ లక్ష్మి, తాసీల్దార్ కమలాకర్, మండల ప్రత్యేక అధికారి శంకర్, వ్యవసాయ అధికారి కళ్యాణ చక్రవర్తి, నేరేడుచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ విజయలక్ష్మి, నాయకులు గోపాల్, మోతిలాల్, సుబ్బారావు, నరసింహారావు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల చర్యను ఖండిస్తూ హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ

దేవరకొండ నీలగిరి వార్త

జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. ఉగ్రమూకలు పహల్గంలోని పర్యాటక స్థలంలో సుమారు 28 మంది భారతీయ పౌరులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపడాన్ని నిరసిస్తూ హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగ్రవాదం నశించాలి అంటూ శనివారం రాత్రి బస్టాండ్ వద్ద కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శాంతియుతంగా ఉన్న జమ్ము కాశ్మీర్‌ను అల్లకల్లోలం చేయడానికి ఉగ్రవాదులు దాడికి పాల్పడటాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని తెలిపారు. జమ్ము కాశ్మీర్ 370 ఆర్టికల్ ను రద్దు చేయాలని ఉగ్రవాదులు ఈ చర్యలకు పాల్పడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉగ్రవాదులను తుద ముట్టించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఉగ్రవాదాన్ని పాకిస్తాన్ పెంచి పోషించడాన్ని ప్రపంచ దేశాలు ఖండించాలని తెలిపారు.




ఉగ్రవాదులు కాల్చే సమయంలో భారతీయ పౌరులను మతాన్ని నిర్ధారిస్తూ ఈ చర్యకు పాల్పడటం అమానవీయ చర్యని అభివర్ణించారు. పాకిస్తాన్ ఉగ్రవాదం పేరుతో కవ్వింపు చర్యలకు పాల్పడటాన్ని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్ వేర్ ఉద్యోగి యశస్విని మృతి

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు)
నీలగిరివార్త:ఏప్రిల్ 26





మునగాల:మండలపరిధిలోని ఆకుపాముల గ్రామశివారులో శుక్రవారం రాత్రి సాఫ్ట్ వేర్ ఉద్యోగిని మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే తూర్పుగోదావరి జిల్లా భీమవరం మండలం తుందూరు గ్రామానికి చెందిన చెడే యశస్విని (24) గత మూడు సంవత్సరాల నుండి హైదరాబాదులో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూ హాస్టల్ లో ఉంటుంది. యశస్విని తల్లిదండ్రులు తమ గ్రామంలో వ్యవసాయం చేస్తూ ఉండేవారు. యశస్విని తన తండ్రికి బుల్లెట్టు బండిని బహుమతిగా ఇవ్వాలని కొనుగోలు చేసి శుక్రవారం సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో తన తోటి ఉద్యోగి అయిన బద్దుకొండ అచ్యుతా కుమార్ సహాయంతో యశస్విని స్వగ్రామమైన తుందూరుకు బయలుదేరారు. రాత్రి సుమారు 12 గంటల 30 నిమిషాల సమయంలో మునగాల మండలం ఆకుపాముల గ్రామం శివారులో అంతకుముందే రోడ్డుపై చనిపోయి ఉన్న గేదెను బుల్లెట్ బండితో ఢీకొట్టగా యశస్విని రోడ్డుపై పడిపోయింది. అదే సమయంలో హైదరాబాదు వైపు నుండి విజయవాడ వైపు వెళ్తున్న లారీ డ్రైవర్ అతివేగముగా అజాగ్రత్తగా నడపడంతో అదుపుతప్పి మృతి ర్యాలీ శరీర భాగాలైన తల మెడ కుడి చేతి నుండి వెళ్లడంతో యశస్విని అక్కడికక్కడే మృతి చెందగా అచ్యుత్ కుమార్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ భయంతో లారీలు వదిలి పారిపోగా,ఈసమాచారం అందుకున్న పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకొని లారీని అదుపులోకి తీసుకొని యశస్విని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగింది. మృతురాలు బాబాయి చాడే సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు మునగాల పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ ధారా వెంకటరత్నం తెలిపారు. మృతదేహాన్ని పంచనామా నిర్వహించి అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# దద్దరిల్లిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

### మత కలహాలు లేపే ఉగ్రవాద మూకలను హెచ్చరించిన ఎమ్మెల్యే

నీలగిరి వార్త/ ఏప్రిల్ 26/ నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్



జమ్ము కాశ్మీర్ లో జరిగిన పహల్గామ్ ఉగ్రవాద దాడికి నిరసనగా, మృతి చెందిన భారతీయులకు నివాళులు అర్పిస్తూ మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి లి ఆధ్వర్యం లో మిర్యాలగూడ ఎంపీడీఓ కార్యాలయం నుంచి అమరవీరుల స్థూపం వరకు భారీగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ డీఎస్పీ రాజశేఖర్ రాజు %వీ=చా%లు, మున్సిపల్ కమిషనర్ , హిందూ సోదరులు,ముస్లిం సోదరులు, సిక్కు సోదరులు, క్రైస్తవ సోదరులు, మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు, ప్రభుత్వ అధికారులు, ఉద్యమ సంఘాలు, ఆర్ఎంపీలు గ్రామీణ వైద్యులు, కుల సంఘాలు, స్వచ్ఛంధ సంస్థలు, లయన్స్ క్లబ్ వారు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు, వాసవి క్లబ్, ఉద్యోగ సంఘాలు, ప్రైవేట్ సంస్థలు, వ్యాపారస్థులు , వివిధ పార్టీల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, కుల, మత, పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొని అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు...

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రవాద దాడిని నిరసిస్తూ ఈరోజు ఒక్క పిలుపుతో మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని కులాల, మతాల వారు, సంఘాల వారు, రాజకీయ పార్టీల నాయకులు అందరూ స్వచ్ఛంగా పాల్గొని భారత దేశంలో బిన్నతవంలో ఏకత్వంగా మేమంతా ఒక్కటే అని సోదర భావాన్ని మిర్యాలగూడ నుంచి మతాల పేరుతో మనమధ్యలో అల్లర్లు రేపుతున్న ఉగ్రవాద మూకలకు హెచ్చరికలు పంపామని అని అన్నారు..

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఇదేవిధంగా మన దేశానికి , మన రాష్ట్రానికి, మన నియోజకవర్గానికి ఏ సమస్య వచ్చినా అందరం ఏకమై కదిలి రావాలని అన్నారు..

# పలువురిని పరామర్శించిన ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్, యువనేత నల్లమోతు సిద్ధార్థ

నీలగిరి వార్త/ ఏప్రిల్ 26/ నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్



మిర్యాలగూడ టౌన్ 4 వ వార్డు ఈదులగూడ కు చెందిన దొండ శివ(28) గత కొంతకాలముగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారంఉదయాన్నే స్వర్గస్తులయినారు.. విషయం తెలుసకున్న మిర్యాలగూడ నియోజకవర్గ యువనాయకులు నల్లమోతు సిద్ధార్థ ఈదులగూడ కు చేరుకొని శివ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. అనంతరం ఇటీవలే ట్రైన్ ప్రమాదములో మరణించిన చల్లా కళ్యాణ్ కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు..

వారి వెంట బొడ్డు నందకిశోర్,చిమట శ్రీనివాస్, ఎలుగుబెల్లి నాగరాజు, రాజు, నాగరాజు, యాదగిరి, సైదులు, బంటు శ్రీను , దుర్గాప్రసాద్ నరేష్ వెంకటరామయ్య కిషోర్ తదితరులు ఉన్నారు..

# మావోయిస్టులపై కాల్పులు విరమించి చర్చలు జరపాలి - మాజీ ఎమ్మెల్యే రంగన్న




నీలగిరి వార్త /ఏప్రిల్ 26/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులపై కాల్పులు విరమించి చర్చలు జరపాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం మిర్యాలగూడ ప్రజా సంఘాల ఐక్యవేదిక, ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం కర్రెగుట్టపై డీఆర్జీ, సీఆర్పీఎఫ్, బస్తర్‌ఫైటర్స్ బలగాలను కాల్పులు విరమించి వెనక్కి రప్పించాలన్నారు. మధ్యభారతంలో అమాయకులైన వందలాది మంది ఆదివాసీలను కేంద్ర బలగాలు చంపడం నిలిపివేయాలన్నారు. మావోయిస్ట్ పార్టీ కాల్పులు విరమించి చర్చలకు సిద్ధమైనందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్చలు జరపాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో అంబటి నాగయ్య, వేనేపల్లి పాండు రంగారావు, సీహెచ్. సుధాకర్‌రెడ్డి, రామయ్య, ప్రభాకర్, మౌజం హుస్సేన్, కిరణ్మయి, జ్వాలా, భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో అన్న ప్రసాద పంపిణీ

### కోదాడ నియోజకవర్గ వాసవి క్లబ్ ఉపాధ్యక్షులు బండారు సాంబశివరావు,పద్మ, దంపతులు



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు)నీలగిరివార్త: ఏప్రిల్ 26

మునగాల:కోదాడ వాసవి క్లబ్ ఉపాధ్యక్షులు బండారు సాంబశివరావు, పద్మ, దంపతుల మనుమరాలు ,చార్వి పుట్టిన రోజుసందర్భంగా ముకుందాపురం గ్రామంలోని ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమం లో శనివారం నాడు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటుచేయడంజరిగింది.చార్వి పుట్టినరోజు వేడుకలను ఈవిధంగా అనాధవృద్ధాశ్రమంలో జరుపుకొని సేవాదృక్పథం కలిగి ఉండటం అభినందనీయం అని , చి: చార్వి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి,ముఖ్యఅతిథిగా పాల్గొన్న కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి, వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు.ఈకార్యక్రమంలో వాసవి క్లబ్ సెక్రటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, డిపిఓ బండారు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు గుడుగుంట్ల సాయి, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ ,జ్యోతి , కుటుంబ సభ్యులు జయకృష్ణ ,అశ్విని, సాయికృష్ణ ,తవిడిశెట్టి లక్ష్మీనారాయణ ,ముక్తేశ్వరి బండారు రంగారావు,తదితరులు పాల్గొన్నారు,ఈసందర్భంగా దాత బండారు సాంబశివరావు,ను ముఖ్యఅతిథి నాగిరెడ్డి , క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు, లు శాలువాతో సన్మానించారు...

# పర్యాటకుల పై దాడి అమానుష చర్య

### టెర్రరిస్టుల నిర్మూలన కు కేంద్రం చర్యలు తీసుకోవాలి.

### బహుజన స్టూడెంట్ యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు కత్తి వీరన్న



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 26

మునగాల:జమ్మూ కాశ్మీర్ పహల్గ లో పర్యాటకులపై టెర్రరిస్టుల చేసిన దాడి అమానూష చర్య అని బహుజన విద్యార్థిసంఘం రాష్ట్ర అధ్యక్షులు కత్తి వీరన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆ సంఘం ఆధ్వర్యంలో దిగ్భ్రాంతి వ్యక్తంచేస్తూ, సంతాపం ప్రకటించారు. కాశ్మీర్ సందర్శనకు వచ్చిన వారిలో 27 మంది పర్యాటకులను ఉగ్రవాదులు అతి దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అని విచారం వ్యక్తం చేశారు. తీవ్రవాదుల చర్యను తీవ్రంగా ఖండించిన కత్తి వీరన్న, టెర్రరిస్టుల దాడులను యావత్ ప్రజానీకం ప్రజాస్వామిక వాదులందరూ ముక్తకంఠంతో తీవ్రంగా ఖండించాలని కోరినారు . ఉగ్రవాదులు తమ ఉనికి కోసం ఇలాంటి హింసత్మక దాడులు చేయడం సమంజసం కాదని ఇలాంటి దృశ్చర్యలు చేయడం సరికాదన్నారు. టెర్రరిస్టుల నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.మరణించిన వారి కుటుంబాలను ఆదుకుని అండగా నిలవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలనీ కేంద్రాన్ని కోరారు. జమ్ము కాశ్మీర్ లో టెర్రరిస్టుల మారణకాండ పునరావృతం కాకుండా కేంద్రం కఠినచర్యలు తీసుకోవాలన్నారు.

## 29న వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో మన పండుగలు

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

ఈ నెల 29న వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మన పండుగలు పేరుతో కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంస్థ చైర్మన్ మొహమ్మద్ సిరాజుద్దీన్, అధ్యక్షులు ఆచార్య సురేష్ లాల్, ప్రధాన కార్యదర్శి శ్రీపాద సుధాకర్ రావు, కోశాధికారి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉగాది, రంజాన్,మహావీర్ జయంతి,శ్రీరామ నవమి,అంబేద్కర్ జయంతి,గుడ్ ఫ్రైడే,ఈస్టర్ ఫెస్టివల్ తదితర పండుగలను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో మత సామరస్యానికి ప్రతీకగా మన పండుగలు పేరుతో కార్యక్రమాలను నిర్వహించడం ఆనవాయితీగ వస్తుందని అందులో భాగంగా ఈ నెల 29 సాయంత్రం 5.30 గంటలకు హనుమకొండ నయీంనగర్ లోని వాగ్దేవి డిగ్రీ కళాశాల ఆవరణలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భిన్న మతాల వంటకాలతో పీస్ ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సమాజ సేవ చేస్తున్న అయిదుగురికి శాంతి మిత్ర బిరుదుల ప్రదానం ఉంటుందని ఇందులో హిందూ,ముస్లిం,సిక్కు,క్రైస్తవులకు ఒక్కొక్కరికి బిరుదు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు,సామాజికవేత్తలు, మేధావులు,విద్యావేత్తలు,కళాకారులు, తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే నాగరాజు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**.మాజీ సోషల్ మీడియా రాష్ట్ర అడుప మహేష్.**

వరంగల్ సిటీ నీలగిరి వార్త.



వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గెలిచిన కాడా నుండి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేస్తుంటే ఓర్వలేని బిఆర్ఎస్ పార్టీ తొత్తురాజేష్ నాయక్ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పై సోషల్ మీడియా వేదికగా ఇష్టానుసారంగా అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా పాలనాపరమైన విషయాలను ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని అవహేళనగా మాట్లాడిన రాజేష్ నాయక్ పై పోలుసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కొ ఆర్డినేటర్ అడుప మహేష్ 14 డివిజన్ ఏనుమాముల విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండిపడ్డారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ఇలాంటి వ్యక్తులు సోషల్ మీడియాలో రూమర్లు సృష్టిస్తూ ప్రభుత్వం పై కాంగ్రెస్ ఎమ్మెల్యే లు మహిళ మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఇలాంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ వారు కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## బిఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయండి



ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి:

నేడు బిఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ లో నిర్వహించనున్న రజతోత్సవ వేడుకలను నియోజకవర్గ బిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పట్టణ యువజన నాయకులు లలిత్ కుమార్ పాసి ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ ఉద్భవించింది అన్నారు. పార్టీ ఫౌండర్ దిండిగల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ఆధ్వర్యంలో జరగబోయే ఈ వేడుకకు బిఆర్ఎస్ శ్రేణులు కంకణ బద్ధులై స్వచ్ఛందంగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

## విడో పెన్షన్ ఆర్డర్స్ అందజేత



ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి:

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో పనిచేస్తూ మాజీ ఉద్యోగి తాజుద్దీన్ 1995లో మరణించగా ఆయనకు ఇద్దరు భార్యలు కావడంతో వితంతు పెన్షన్ కోసం కోర్టుకు వెళ్లడంతో పెన్షన్ మంజూరు కాలేదు. ఈ విషయము వేరే మేనేజ్మెంట్ ప్రత్యేక శ్రద్ధచూపి 30 సంవత్సరాల క్రితం సంబంధించిన పెన్షన్ వివరాలను రీజినల్ కమిషనర్, సీఎం పీఎఫ్ తో సంప్రదించి మాజీ ఉద్యోగి తాజుద్దీన్ భార్యలైన యాకూబ్ బి, కరీమున్నీసా బేగం లకు మంజూరైన పెన్షన్ ఆర్డర్లను జిఎం వి కృష్ణయ్య చేతుల మీదుగా శనివారం అందించడం జరిగింది. అనంతరం రెగ్యులర్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ సిబ్బంది కి సంబంధించిన పెన్షన్, సీఎం పీఎఫ్ వివరాలను సకాలంలో అందించిన సీఎం పీఎఫ్ లైన్ రావడానికి ప్రత్యేక శ్రద్ధ చూపిన ఫైనాన్స్ డిపార్ట్మెంట్ పర్సనల్ డిపార్ట్మెంట్ ని జిఎం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం రామస్వామి, డీజీఎం పర్సనల్ మోహన్ రావు, ఫైనాన్స్ మేనేజర్ మధుబాబు, గుర్తింపు సంఘం జనరల్ సెక్రటరీ లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ పెహల్గం ఉగ్రముఖ దాడిలో ఆసువులు బాసిన వారికి నివాళి

వరంగల్ సిటీ నీలగిరి వార్త.




శనివారం కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులు హమాలీలు రైతులు జమ్మూ కాశ్మీర్ పెహల్గం ఉగ్రదాడిలో అసులువాసిన వారికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బేతి అశోక్ బాబు మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్ పెహల్గాంలో టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడి ఘటన భారత దేశ ప్రజలను కలచివేసింది. మృతుల కుటుంబాలకు భారతదేశ ప్రజలందరూ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్న. రు. ఈ ఉగ్రదాడిలో గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నా%శీ%. ఈ ఘాతుకానికి ఒడిగట్టిన ఉగ్రవాదానికి ఊతమిస్తున్న పాకిస్తాన్ కు భారత ప్రభుత్వం మన సైనికులు గట్టి గుణపాఠం చెప్పి తీరుతుందని,ఈ ఉగ్రదాడి బాధితులందరికీ ప్రభుత్వం భారతదేశ పౌరులందరూ అండగా నిలుస్తుందని ముష్కరుల దాడిలో అసువులు బాసిన 27 పౌరులందరికీ నల్ల బ్యాడ్జీలు ధరించి మౌనం పాటిస్తూప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు ఈరోజు వరంగల్ కూరగాయల మార్కెట్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 6 గంటలకు వరంగల్ కూరగాయల మార్కెట్ ఆవరణలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ప్రగాఢ సానుభూతి తెలియజే సినరు వరంగల్ కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులందరూ హమాలీలు రైతులు పాల్గొని సంఘీభావం నివాళులు అర్పించిన నారు- ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చింతకుల అనిల్, బేతి అశోక్ బూరుగుపల్లి శ్రీనివాసు, పాటల రవి, బేతి రాజు, భద్రయ్య ,నేపాల్ రాజు, జరతి శ్రీనివాస్, కర్ర వెంకటేశ్వరరావు, శీలం శ్రీనివాస్, చంద్రమౌళి, షేర్ల కుమార్, రవీందర్రావు, కాసర్ల రాజు, కర్రే నాగేశ్వరరావు, పోక్కుల రజనీకాంత్, బిక్షపతి, అమర్ హమాలి నాయకులు హమాలీలు రైతులు వ్యాపారులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులర్పించారు.

## ఉద్యమం పేరు చెప్పి పదేళ్లు అధికారం అనుభవించారు తప్ప బిఆరెస్ చేసిన పని శూన్యం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ విలేకరుల సమావేశంలి
అధికారాన్ని అడ్డుపెట్టుకొని భూకబ్జాలు చేశారు తప్ప అభివృద్ధి చేయలేదు
వరంగల్ కు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు.
అందుకే వరంగల్ నగరంలో సభ పెడితే ఫెయిల్ అవుతుందని కరీంనగర్, సిద్దిపేట బార్డర్లో పెట్టుకుంటున్నారు. గప్పలు కొట్టే పిట్టలదొర మళ్లీ వస్తున్నాడు ఓరుగల్లు ప్రజలు తస్మాత్ జాగ్రత్త.ఎల్కతుర్తిలో సభ పెట్టి చలో వరంగల్ అని పిలుపునియ్యడం సిగ్గుచేటు.
వరంగల్కు మాస్టర్ ప్లాన్ అమలుచేయకుండా పదేండ్లు అభివృద్ధిని అడ్డుకొని 50 ఏళ్లు నగరాన్ని వెనక్కి నెట్టిన నీచపు చరిత్ర బిఆర్ఎస్ పార్టీది.ప్రతి ఏడాది వరంగల్ కు 300 కోట్లు ఇస్తామని ప్రజలను మోసం చేసిన పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీ.2014 సం.లో మడికొండలో జరిగిన సభలో మీరే కదా ఏడాదిలోపు డబుల్ బెడ్ రూమ్ లు కట్టించి యాట పోతు కోసి, కల్లు గుడాలతో గృహప్రవేశాలు చేస్తామన్నది.
వరంగల్లోని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని ఇవ్వకుండా ప్రచారం చేసిన పార్టీ బిఆర్ఎస్.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అంతర్గత రోడ్లు అంటూ ఆకాశాన్ని తాకే హామీలు ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు.
2023 ఎన్నికల ముందు 750 కోట్లతో అభివృద్ధి పనుల శంకుస్థాపనకు కొబ్బరికాయ కొట్టిన కేటీఆర్ ఎక్కడ నీ అభివృద్ధి ?
కాకతీయుల ఘన చరిత్ర కలిగిన ఓరుగల్లు మహానగరాన్ని చిన్నచూపు చూసిన పార్టీ బి ఆర్ ఎస్ సిద్దిపేటను అభివృద్ధి చేసుకోవడం కోసం వరంగల్ నిధులను మళ్లించిన దరిద్రపు పార్టీ బిఆర్ఎస్.ఉమ్మడి వరంగల్ ను 6 ముక్కలు చేసి, నగరాన్ని రెండు ముక్కలు చేసిన నీచపు చరిత్ర బిఆరెస్ ది.కేంద్ర ప్రభుత్వం ఎయిర్పోర్ట్ మంజూరు చేసిన భూసేకరణ చేయకుండా అడ్డుకున్న పార్టీ టిఆర్ఎస్.సైనిక్ స్కూల్, హెచ్ ఆర్




డి రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లాంటి కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలకు భూమి కేటాయించకుండా అడ్డుకున్న పార్టీ బి ఆర్ ఎస్ వరంగల్లోని వ్యాపారులను అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన పార్టీ బిఆర్ఎస్ ఏ ముఖం పెట్టుకొని వరంగల్ సమీపంలో సభ పెడుతున్నారో వరంగల్ ప్రజలకు సమాధానం చెప్పాలి.బిఆర్ఎస్ పార్టీ పైన కెసిఆర్ పైన ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మరోసారి మోసం చేయడానికి వస్తున్నాడు .రైతులను నిండా ముంచిన పార్టీ టిఆర్ఎస్ ధరణి పేరుతో రైతులను ఆగం చేసిండు కేసీఆర్.కెసిఆర్ ఎక్కడ సభ పెట్టిన ఆ భూములు కబ్జాలకు గురయ్యాయి గతంలో హనుమకొండ ప్రకాశ్ రెడ్డి పేటలో కావచ్చు హైదరాబాద్ లోని కొంగరకలంలో కావచ్చు అదే జరిగింది.ఇప్పుడు ఎలుకతుర్తి సమీప గ్రామాల రైతులకు కూడా అప్రమత్తంగా ఉండాలి చదును చేసిన భూముల్లో హద్దులు జరిపిన బిఆర్ఎస్ నేతలు గద్దల వాలుతారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల దీన్ దయాల్, గడల కుమార్, కోశాధికారి కూచన క్రాంతి కుమార్, అధికార ప్రతినిధులు ఆడెపు వెంకటేష్, శ్రీరంగం సాగర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, బిజెపి శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, బిజెపి నాయకులు రామిని సుమన్, ముంద్రాతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేయడానికే.



**కేసీఆర్ ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు.**

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**

పరకాల నీలగిరి వార్త.

శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పత్రికా,మీడియా మిత్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఏం చేసారో చెప్పి రేపు ఎలుకతుర్తిలో నిర్వహించే బిఆర్ఎస్ సభను జరుపుకోవాలని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ పార్టీ నిర్వహించేది రజతోత్సవ సభ కాదు అనైతిక సభ అని, కే సి ఆర్ చరిత్ర అబద్ధాల చరిత్ర అని అన్నారు. సోనియమ్మ కాళ్లు మొక్కి, తెలంగాణ కాంగ్రెస్ వల్లే వచ్చిందని నాడు ప్రజలకు చెప్పింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మిగులు బడ్జెట్ తో ఉన్న ధనిక రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చారని అన్నారు.తప్పుడు ప్రచారాలతో కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం ఎంత వరకు సమంజమని అన్నారు.ఏ కాస్త రాజకీయ నైతికత ఉంటే టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను రాజీనామా చేయించి, ఎన్నికలకు రావాలని కెసిఆర్కు సవాల్ విసిరారు. తెలంగాణ రాష్ట్ర కల సహకారం చేసింది కాంగ్రెస్ పార్టీ, తల్లి సోనియమ్మా అని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతు ఆత్మహత్యలకు 1వ ఉందని, నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ.. 2 లక్షల లోపు రైతు రుణమాఫీ, సన్న వడ్లకు 500రూ బోనస్, సకాలంలో వడ్ల కొనుగోలు చేస్తున్నామని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ యాంలో వర్షాలు వచ్చినా.. వరదలు వచ్చినా కనీసం ప్రజలను పరామర్శించలేదు అని ఫామ్ హౌస్ దాటలేదని, అధికారంలో ఉన్ననాడు సచివాలయానికి రాలేదు ప్రతిపక్ష నేతగా ఏడాది నుంచి అసెంబ్లీకి రాలేదు,ప్రజల్లోకి రాలేదు.. కేసీఆర్ జీవితమంతా ఫామ్ హౌసే అని,నేడు ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వస్తున్నారని అన్నారు. కెసిఆర్ ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడం, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు, జీవితాలతో కెసిఆర్ ఆడుకుంటున్నాడని అన్నారు. ప్రతిపక్ష పార్టీ రాజకీయాలు నిజాయితీతో చేస్తూ,ప్రభుత్వం తప్పులు చేస్తే సూచనలు సలహాలు ఇవ్వాలని ప్రభుత్వాలపై విమర్శలు చేయడం సరికాదన్నారు.పదేళ్ళు అధికారంలో ఉండి ఏం సాధించారని గొప్పలు చెప్పుకోవడానికి మీ రజతోత్సవం అని,ధరణి పేరిట భూములు తమ అనుచరుల పేరు మీద పట్టాలు చేయించుకున్నందుకా,కల్వకుంట్ల కవిత లిక్కర్ కుంభకోణం చేసి వందల కోట్లు దోచుకున్నందుకా,ఖమ్మంలో రైతులకు బేడీలు వేసి జైలుకుపంపినందుకా,నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చామని చెప్పేందుకా,దళితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కట్టించినందుకా అని ప్రశ్నించారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అంచలవారిగా ప్రాధన్యత క్రమంలో అమలు చేస్తామని, గురుకుల పాఠశాల విద్యార్థులకు 40 డైట్ చార్జెస్, ఇందిరమ్మ ఇల్లు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 రూ గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డ్స్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, సన్నబియ్యం పంపిణీ తదితర సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు.

## అభివృద్ధి పనుల్లో పురోగతి కనిపించాలి



**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి.**

**ఇంజనీరింగ్ అధికారులతో వివిధ అభివృద్ధి పనుల పురోగతి పై సమీక్ష .**

**నీటి సరఫరా లో ఆటంకాలు లేకుండా క్షేత్ర స్తాయి లో పర్యటించండి.**

**నీటి సరఫరా జరగని ప్రాంతాల్లో నీటి ట్యాంకర్ ల ద్వారా నీటి సరఫరా.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నగరంలో వివిధ పథకాల కింద చేపట్టబడి కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులలో పురోగతి కనిపించాలని నగర మేయర్ గుండు సుధారాణి ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్లో ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశానికి మేయర్ హాజరై పలు అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియా వ్యాప్తంగా వివిధ డివిజన్ లలో వివిధ పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఏ ఈల వారిగా సమీక్షించిన అనంతరం మేయర్ మాట్లాడుతూ వివిధ డివిజన్ లలో పనులు కొనసాగే క్రమంలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల నాణ్యతను పరీక్షించి నిర్మాణ ప్రమాణాలను పాటించేలా చూస్తూ సూచించిన గడువులో పనులు పూర్తి చేసేలా కాంట్రాక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని వేసవి కాలం దృష్ట్యా నీటి సరఫరాలో ఆటంకాలు లేకుండా చూడాలని పాత పైపు లైన్ ఉన్న ప్రాంతాల్లో లీకేజీలు ఏర్పడి నీటి వృథా జరిగే అవకాశం ఉన్నందున అలాంటి ప్రాంతాలను గుర్తించి కొత్త పైప్ లైన్ వేయడానికి అంచనాలు తయారు చేసేలా చూడాలని క్షేత్ర స్తాయి లో ఏ ఈ లు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఏర్పడ్డ లీకేజీ లను యుద్ధ ప్రాతిపదికన అరికడుతూ నీటి వృథాను అరికట్టడం తో పాటు నీటి సరఫరా జరిగే పరిస్థితి లేని టాయిలెండ్ ప్రాంతాల్లో నీటి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని ఈ సందర్భంగా మేయర్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఈ ఈలు శ్రీనివాస్ రవికుమార్ మాధవి లత డిఈలు కార్తీక్ రెడ్డి సారంగం రాజ్ కుమార్ రంగా రావు కృష్ణ మూర్తి తో పాటు ఏఈలు డిబిలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ డే



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

41 డివిజన్ ఉర్సు నందు ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ శ్రీమతి బత్తిని రమాదేవి ఆధ్వర్యంలో ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ డే నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సూపర్వైజర్ బత్తిని రమాదేవి మాట్లాడుతూ 3 నుండి 6 సంవత్సరాల పిల్లల్ని అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని తల్లిదండ్రులను కోరుతూ అంగన్వాడి కేంద్రంలో పిల్లల కు మంచి అలవాట్లు సంభాషణ పాటలు పూర్వ గణిత భావనలు శాస్త్రీయ పరిజ్ఞానం ఆటలు కథలు సృజనాత్మకత భాషా పరిచయము కార్యక్రమాలతో పాటు పిల్లలకు భోజనము ఉడికించిన గుడ్డు కురుకురే లు ఇస్తూ పిల్లల శారీరక మానసిక సాంఘిక అభివృద్ధికి అంగన్వాడీలు తోడ్పడుతున్నావని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో మొదటి 4 వ శుక్రవారం రోజు ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏఎన్ఎం శారద ఆషాలు అంగన్వాడి టీచర్లు జయ మమత సుజాత సుహాసిని ప్రమీల స్వర్ణలత ఆయాలు పిల్లలు పాల్గొన్నారు.

## పహల్గాం దాడిని ఖండిస్తు దిష్టిబొమ్మ దగ్ధం



ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి:

జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతున్న పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి 28మంది పర్యాటకులను హతమార్చిన తీవ్రవాదుల దుశ్చర్యను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తూ శనివారం పట్టణంలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నభీ, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ మాట్లాడుతూ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపాన్ని తెలియజేస్తూ ఈ దుశ్చర్యలకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలన్నారు. పోలీసులు, భద్రతా దళాలు కేంద్ర ప్రభుత్వ అధీనంలో వున్నాయి.ఈ దాడికి పాల్పడిన వారిని పట్టుకోవడానికి కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి దారుణమైన నేరాలకు పాల్పడేవారు దేశానికి, ప్రధానంగా కాశ్మీర్ ప్రజలకు శత్రువులని అన్నారు. పర్యాటకులతో రద్దీగా వుండే ప్రాంతాల్లో సరైన భద్రత లేకపోవడంతో దాడికి సంబంధించిన పలు కోణాల్లో తక్షణమే సమగ్ర దర్యాప్తు చేపట్టాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ విషాద సమయంలో ఉగ్రవాద, ఛాందసవాద శక్తులకు వ్యతిరేకంగా దేశ ప్రజలకు సిపిఎం బాసటగా నిలబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, సుల్తానా, సంధ్య, వెంకటమ్మ, ఆర్ బి జె రాజు, వజ్జా సురేష్, వీరయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఏర్లీబర్డ్ లక్ష్యాలను సాధించాలి.

**సి డి ఎం ఏ డా.టి కే శ్రీదేవి.**

**రాష్ట్ర వ్యాప్త మున్సిపల్ కమిషనర్ లతో వీడియో కాన్ఫరెన్స్.**

**హాజరైన బల్దియా కమిషనర్**

**డా.అశ్విని తానాజీ వాకడే**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఏర్లీబర్డ్ లక్ష్యాలను సాధించాలని సి డి ఎం ఏ డా.టి కే శ్రీదేవి అన్నారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యాప్త మున్సిపల్ కమిషనర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో సి డి ఎం ఏ పాల్గొని సమర్థవంతం గా నిర్వహించడానికి సూచనలు చేశారు.జీ డబ్ల్యూ ఎం సి నుండి బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు. ఈ సందర్భం గా సి డి ఎం ఏ మాట్లాడుతూ 5% రిబేట్ (ఎర్లీ బర్డ్ ఆఫర్)ను ఆయా మున్సిపాలిటీల పన్ను లక్ష్యంలో 45 శాతం సాధించాలని రిబేట్ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవడానికి కేవలం నాలుగు రోజులు మాత్రమే గడువు ఉన్నందున ఈ ఎర్లీ బర్డ్ పథకం గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆయా మున్సిపాలిటీ లకు సంబంధించిన వార్షిక గణాంకాలు ఈ నెల 30లోగా సమర్పించాలని సి డి ఎం ఏ సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ కమిషనర్ రవీందర్ జే ఏ ఓ సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతుల నిర్వహణ



ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి:

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా స్థానిక సింగరేణి హై స్కూల్ నందు వేసవి సెలవుల్లో భాగంగా 7, 8, 9వ తరగతుల విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు పూర్తి ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించినట్లు ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ వి కృష్ణయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇల్లందు సింగరేణి కాలరీస్ ఏడెడ్ ఉన్నత పాఠశాలలో ఈనెల 28 వ తేదీ నుంచి స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ప్రారంభిస్తున్నటు తెలిపారు. ఈ శిక్షణను స్థానిక విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు ఇల్లందు ఏరియా సింగరేణి పాఠశాల హెడ్మాస్టర్ ను సంప్రదించగలరని తెలిపారు.